RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:150 WEDNESDAY, NOVEMBER 11, 2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :150 బుధవారం, నవంబర్ 11, 2026 పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



పోలీసుల తీరుపైనే ప్రభుత్వ ప్రతిష్ట, బాధితుల సమస్యను ఓపికగా వినాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ ఏ ఉన్నత హోదాకు వెళ్లినా మనం వచ్చిన గతాన్ని, సామాజిక నేపథ్యాన్ని మర్చిపోవద్దని, అలా మర్చిపోతే నిర్వహిస్తున్న పదవికి న్యాయం చేయలేమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతన డీఎస్పీలకు హితవు పలికారు. తెలంగాణ భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లపాటు సరైన దిశలో నడిపించాల్సిన గురుతర బాధ్యత యువ అధికారుల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది గ్రూప్-1 నూతన డీఎస్పీలతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో నిర్వహించిన ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ సహా పలువురు ఉన్నతాధికారులు

మిగతా2లో

ప్రపంచం తగ్గించింది, భారత్ పెంచింది



మద్యం వినియోగ వృద్ధిలో అమెరికా, చైనాలను మించి ఇండియా నంబర్ వన్..

అమెరికా, చైనాల్లో ఎందుకీ తగ్గుదల?

భవిష్యత్తులోనూ మనదే హవా!

పరిమాణంలో ఇంకా వెనుకే..

ఆదాయం సరే.. మరి ఆరోగ్యం సంగతేంటి?

తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ: ప్రపంచవ్యాప్తంగా మద్యం అమ్మకాలు తగ్గుముఖం పడుతున్న వేళ, భారతదేశంలో మాత్రం రికార్డు స్థాయిలో వినియోగం పెరుగుతోంది. ఒకప్పుడు మద్యం మార్కెట్‌ను శాసించిన అమెరికా, చైనా వంటి అగ్రరా జ్యాలలో క్రమంగా అమ్మకాలు పడిపోతుండగా, మన దేశంలో వినియోగం అత్యంత వేగంగా దూసుకెళ్తోంది. ఈ స్థాయిలో వృద్ధి నమోదు చేయడంలో భారత్‌కు మరే దేశమూ సాటిరాదని అంతర్జాతీయ మార్కెట్ పరిశోధన సంస్థల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ మద్యం వినియోగంలో దాదాపు 76 శాతం కేవలం 21 ప్రముఖ దేశా ల్లోనే జరుగుతోందని ఈ నివేదికలు వెల్లడిం చాయి. వీటిల్లో అనేక దేశాల్లో వినియోగం తగ్గిపోతున్నప్పటికీ, భారత్‌లో బీర్ల వినియోగం 16 శాతం మేర పెరిగింది. పానీయాల మార్కెట్ ను నిశితంగా విశ్లేషించే ప్రముఖ సంస్థ ఐడబ్ల్యూ ఎస్ఆర్ నివేదిక ప్రకారం.. 2025 తొలి ఆరు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా మద్యం వినియోగం 1 శాతం తగ్గగా, భారత్‌లో ఏకంగా 7 శాతం పెరుగుదల నమోదైంది. ప్రధాన వినియోగ దేశాల జాబితాలో

మిగతా2లో

బీజేపీ కంచుకోటలో నేడే కేటీఆర్ భారీ రైతు గర్జన

నిర్మల్ ఎన్టీఆర్ స్టేడియంలో బీఆర్ఎస్ సభ..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి నిర్మల్ జిల్లా: రైతాంగ క్షేమం, వారి నైతిక హక్కుల పరిరక్షణే ఏకైక అజెండాగా భారత్ రాష్ట్ర సమితి క్షేత్రస్థాయి పోరాటాలను అత్యంత వ్యూహాత్మకంగా వేగవంతం చేసింది. అందులో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న వరస 'రైతు గర్జన' సభలు రాష్ట్ర రాజకీయాల్లో నూతన సంచలనం సృష్టిస్తున్నాయి. రైతులకు కొండంత భరోసా కల్పిస్తూ, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కేటీఆర్ చూపిస్తున్న సమర్థవంతమైన నాయకత్వం



మిగతా2లో

ఈపీఎఫ్ఓ కీలక భేటీ కనీస పెన్షన్ రూ.3,000కు పెంపు

ఉద్యోగులు, పింఛనుదారుల్లో నెలకొన్న తీవ్ర ఉత్కంఠ..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కోట్లాది మంది ఉద్యోగులు మరియు పింఛనుదారులకు అత్యంత ఉత్కంఠ రేకెత్తించే వార్త వెలువడింది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ త్వరలో నిర్వహించబోయే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంపై ప్రస్తుతం అందరి చూపు నిలిచింది. నవంబర్ 19, 2026న ఢిల్లీలోని ఈపీఎఫ్ఓ ప్రధాన కార్యాలయం లో 240వ సీబీటీ సమావేశం జరగనుంది. ఈ భేటీలో ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ కింద ప్రస్తుతం ఇస్తున్న కనీస నెలవారీ పింఛనును రూ.1,000 నుండి రూ.3,000 వరకు పెంచే అవకాశం ఉందనే వార్త తీవ్ర

మిగతా2లో

రైతన్నలను ముంచేస్తున్న 'రాగి' దొంగలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: వ్యవసాయానికి భూమి, విత్తనాలు ఎంత ముఖ్యమో నీరు కూడా అంతే అవసరం. వర్షాలు సమృద్ధిగా కురిస్తే పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. అలాగే చెరువులు, కాలువల ద్వారా నీరు అందితే రైతన్నకు ఎలాంటి దిగులు ఉండదు. కానీ పాతాళంలో ఉండే నీటిని బయటకు తీసుకురావాలంటే మాత్రం ఖచ్చితంగా బోరు మోటారు, దానికి విద్యుత్ సరఫరా కావాల్సిందే. ఎల్ నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లోకి నీరు చేరకపోవడంతో కాలువలు, చెరువులన్నీ వెలవెలబోతున్నాయి. దీంతో రైతులంతా బోర్లు, బావుల మోటార్లపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. వీటికి నిరంతరం విద్యుత్ సరఫరా అందించడంలో ఎంతో కీలకమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతోనే ఇప్పుడు అసలు చిక్కు వచ్చిపడింది.

2లో

తెలంగాణలో జనగణన 2027 ఖరారు

జనవరి 10 నుంచే స్వీయ నమోదు, 25 నుంచి ఇంటింటి గణనకు ప్రభుత్వం శ్రీకారం..!

2





కంచె చేను మేపినట్లుంది.. ప్రభుత్వమే హౌసింగ్ బోర్డు భూములను అమ్ముతోంది

తెలంగాణ పత్రిక ప్రతినిధి, హైదరాబాద్: ప్రభుత్వ భూముల పరిరక్షణకు తూట్లు పొడుస్తూ, స్వయంగా ప్రభుత్వమే హౌసింగ్ బోర్డు భూములను విక్రయించడంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "కంచె చేను మేపినట్లుగా" ప్రభుత్వమే భూముల అమ్మకాలకు తెరలేపిందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల వేలాన్ని నిరసిస్తూ నిర్వహించిన ఆందోళన కార్యక్రమం మరియు నిరసన ప్రదర్శనలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడం మానుకోవాలని, ప్రజా ప్రయోజనాల కోసం వాటిని ఉపయోగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హౌసింగ్ బోర్డు భూముల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో హైటెక్ చోరీ

జ్యువెలరీ షాప్ గోడకు కన్నమేసి కిలోల కొద్దీ వెండి, నగదు అపహరణ..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి మేడ్చల్ : హైదరాబాద్ మేడ్చల్‌లోని శ్రీ జగదాంబ జ్యువెలరీ షాపులో దొంగలు ఘాతుకానికి ఒడిగట్టారు. దుకాణం వెనుక గది గోడకు కన్నం వేసి, లోపలికి ప్రవేశించి విలువైన బంగారం, 8 కిలోల వెండి, అలాగే దాదాపు 4 నుంచి 5 లక్షల



2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

ప్రపంచం తగ్గించింది, భారత్ పెంచింది

ప్రపంచ మద్యం వినియోగంలో దాదాపు 76 శాతం కేవలం 21 ప్రముఖ దేశాల్లోనే జరుగుతోందని ఈ నివేదికలు వెల్లడించాయి. వీటిల్లో అనేక దేశాల్లో వినియోగం తగ్గిపోతున్నప్పటికీ, భారత్‌లో బీర్ల వినియోగం 16 శాతం మేర పెరిగింది. పానీయాల మార్కెట్‌ను నిశితంగా విశ్లేషించే ప్రముఖ సంస్థ ఐడబ్ల్యూఎస్ఆర్ నివేదిక ప్రకారం.. 2025 తొలి ఆరు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా మద్యం వినియోగం 1 శాతం తగ్గగా, భారత్‌లో ఏకంగా 7 శాతం పెరుగుదల నమోదైంది. ప్రధాన వినియోగ దేశాల జాబితాలో వరుసగా మూడో ఏడాదిన కూడా తొలి అర్ధ సంవత్సరంలో అత్యధిక వృద్ధి సాధించిన దేశంగా భారతదేశమే నిలిచింది.

అమెరికా, చైనాల్లో ఎందుకీ తగ్గుదల?

అమెరికాలో జీవన వ్యయం గణనీయంగా పెరగడం, ప్రజలు బార్లు, రెస్టారెంట్లకు వెళ్లడం తగ్గించడంతో అక్కడి మార్కెట్లో బీర్ అమ్మకాలు పడిపోయాయి. మరోవైపు చైనాలో ప్రభుత్వ ఆంక్షలు, మందగించిన ఆర్థిక వృద్ధి ప్రభావం మద్యం వ్యాపారాన్ని దెబ్బ తీశాయి. అలాగే ఆయా దేశాల్లోని యువతరం మద్యం వినియోగానికి క్రమంగా దూరమవుతుండటం కూడా అమ్మకాలు తగ్గడానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్‌లో మాత్రం ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. పెరుగుతున్న జనాభా, ఆదాయ స్థాయిల్లో పెరుగుదల, విస్తరిస్తున్న పట్టణీకరణతో పాటు నాణ్యమైన, ఖరీదైన బ్రాండ్ల వైపు వినియోగదారులు మొగ్గు చూపడం వల్ల మన దేశంలో మద్యం అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి.

భవిష్యత్తులోనూ మనదే హవా!

రాబోయే కాలానికి సంబంధించిన అంచనాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. IWSR

అంచనాల ప్రకారం 2031 వరకు ప్రపంచ వ్యాప్తంగా మద్యం వినియోగం తగ్గుతూనే ఉంటుంది. ఈ పదేళ్ల కాలంలో చైనా, అమెరికాల్లో అమ్మకాలు దాదాపు 19 శాతం, 18 శాతం చొప్పున పడిపోయే అవకాశం ఉంది. కానీ, భారత్‌లో మాత్రం వినియోగం ఏకంగా 38 శాతం పెరిగే అవకాశ ముందని, 2032 నాటికి మన దేశం అమెరికాను అధిగమించి, చైనా తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్‌గా రూపాం తరం చెందుతుందని నివేదిక స్పష్టం చేస్తోంది.

పరిమాణంలో ఇంకా వెనుకే..

అయితే ఇక్కడ ఒక కీలకమైన అంశాన్ని గమనించాల్సి ఉంది. ప్రస్తుతం నమోదవుతున్నది కేవలం "వృద్ధి రేటు"లో మాత్రమే మొదటి స్థానం. మొత్తం వినియోగ పరిమాణం (టోటల్ వాల్యూమ్) పరంగా ఇప్పటికీ చైనా, అమెరికాలు భారత్ కంటే చాలా ముందున్నాయి. అలాగే తలసరి (ఒక్కొక్కరి) నగటు వినియోగంలో కూడా మన దేశం ఇంకా వెనుకబడే ఉంది.

ఆదాయం సరే.. మరి ఆరోగ్యం సంగతేంటి?

భారత్‌లో నమోదవుతున్న ఈ రికార్డు వృద్ధి ప్రభుత్వాలకు భారీగా అదనపు రాబడిని, సంబంధిత కంపెనీలకు అపారమైన లాభాలను తెచ్చిపెడుతున్న ప్పటికీ, మరోవైపు తీవ్రమైన ఆరోగ్య, సామాజిక ఆందోళనలకు దారితీస్తోంది. శృతిమించిన మద్యం సేవనం వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు..

పోలీసుల తీరు పైనే ప్రభుత్వ ప్రతిష్ట, బాధితుల సమస్యను ఓపికగా వినాలి

తెలంగాణ భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లపాటు సరైన దిశలో నడిపించాల్సిన గురుతర బాధ్యత యువ అధికారుల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది గ్రూప్-1 నూతన డీఎస్పీలతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించిన ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపైనే ప్రభుత్వ ప్రతిష్ఠ

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో నూతన అధికారులు తీసుకునే నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారతాయని వ్యాఖ్యానించారు. "పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదని, శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపణలు వస్తాయి. అదే పోలీసులు బాధ్యతగా, నిజాయితీగా పనిచేస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుంది. అధికారులు నిజాయితీగా విధులు నిర్వర్తించాలని మాత్రమే ప్రభుత్వం కోరుకుంటోంది తప్ప, నిధులు తెచ్చివ్వాలని లేదా రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చాలని ఆశించట్లేదు" అని సీఎం పేర్కొన్నారు.

బాధితుల సమస్యలను ఓపికగా వినాలి

ఎన్నో అవాంతరాలు, సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ఉద్యోగాలు సాధించిన యువ అధికారులు ప్రజాసేవలో ఆదర్శంగా నిలవాలని సీఎం సూచించారు. "పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను కూర్చోబెట్టి ఓపికగా మాట్లాడితే సగం సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది" అని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేటి కాలంలో సైబర్ క్రైమ్ అతిపెద్ద సవాల్‌గా మారిందని, వీటితోపాటు డ్రగ్స్ రహిత సమాజం, ఫుడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్, ఫోరెన్సిక్ విభాగాల్లో ఆసక్తి ఉన్న డీఎస్పీలకు విదేశాల్లో ఉన్నత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. అలాగే అధికారులు ఫిట్‌నెస్ విషయంలో రాజీ పడొద్దని సూచిస్తూ.. 'బెల్ట్ లూజ్ అయినా పర్వాలేదు కానీ టైట్ కాకూడదు' అని సరదాగా వ్యాఖ్యానించారు.

TSPSC ప్రక్షాళన - పారదర్శకంగా గ్రూప్-1 నియామకాలు

గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని, అవగాహన లేని నియామకాల వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల ప్రయోజనాలే పరమావధిగా టీఎస్‌పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేశామన్నారు. 2011 నుంచి నలుగుతున్న గ్రూప్-1 వివాదాలను పరిష్కరించి, 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 562 పోస్టులను సుప్రీంకోర్టు వరకు పోరాడి పారదర్శకంగా భర్తీ చేశామని గుర్తుచేశారు.

సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: డీజీపీ సీవీ ఆనంద్

గడిచిన 30 ఏళ్లతో పోలిస్తే రాబోయే 30 ఏళ్లు పోలీసు రంగానికి ఎంతో కీలకమైనవని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. సైబర్ నేరాలు, ఆహార కల్తీ వంటి ఆధునిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. విధి నిర్వహణలో నూతన అధికారులకు ప్రభుత్వం మరియు పోలీస్ ఉన్నతాధికారుల తరఫున పూర్తి అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు...

తెలంగాణలో జనగణన 2027 ఖరారు

తెలంగాణ రాష్ట్రంలో 2027 జనాభా గణనకు సంబంధించిన కీలక తేదీలు ఖరారయ్యాయి. ఈ సమగ్ర జనాభా సేకరణ ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 155ను అధికారికంగా జారీ చేసింది. కేంద్ర హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్ మరియు జనగణన కమిషనర్ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వ గెజిట్‌లో తిరిగి ప్రచురించనున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు జనగణన ఏర్పాట్లను ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈసారి జనాభా గణనలో ప్రజలకు తమ వివరాలను తామే ఆన్‌లైన్ ద్వారా సమర్పించుకునే స్వీయ నమోదు అవకాశాన్ని కల్పించడం విశేషం. స్వీయ గణన నమోదు ప్రక్రియకు 2027 జనవరి 10వ తేదీ నుంచి జనవరి 24వ తేదీ వరకు గడువును నిర్ణయించారు. ఈ పదిహేను రోజుల వ్యవధిలో పౌరులు ఆన్‌లైన్ వేదికగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అనంతరం క్షేత్రస్థాయిలో ఇంటింటి జనాభా గణన ప్రక్రియ 2027 జనవరి 25న ప్రారంభమై ఫిబ్రవరి 28వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ వ్యవధిలో సిబ్బంది ప్రత్యక్షంగా ప్రతి ఇంటికీ వచ్చి కుటుంబ వివరాలను సేకరిస్తారు. దీని తరువాత మార్చి 1వ తేదీ నుంచి మార్చి 5వ తేదీ వరకు రివిజనల్ రౌండ్ నిర్వహిస్తారు. మొత్తంగా ఈ రెండో దశ జనగణన ప్రక్రియ 55 రోజుల పాటు సుదీర్ఘంగా సాగనుంది. ఈ మొత్తం గణన ప్రక్రియకు 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను రిఫరెన్స్ సమయంగా ప్రామాణికంగా తీసుకుంటారు. ఆ నిర్దిష్ట సమయానికి దేశ సరిహద్దుల్లో ఉన్న జనాభాను మాత్రమే అధికారిక లెక్కల్లోకి పరిగణనలోకి తీసుకుంటారు. చారిత్రక జనగణన చట్టం 1948 మరియు జనగణన నిబంధనలు 1990 ప్రకారం ఈ ప్రక్రియ సమగ్రంగా జరుగుతుంది. అధికారిక జనాభా తుది వివరాలు 2027 చివరి నాటికి లేదా 2028 ప్రారంభంలో వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

రైతన్నలను ముంచేస్తున్న 'రాగి' దొంగలు

ఎల్ నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లోకి నీరు చేరక పోవడంతో కాలువలు, చెరువులన్నీ వెలవెలబోతున్నాయి. దీంతో రైతులంతా బోర్లు, బావుల మోటార్ల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. వీటికి నిరంతరం విద్యుత్ సరఫరా అందించడంలో ఎంతో కీలకమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతోనే ఇప్పుడు అసలు చిక్కు వచ్చిపడింది. ముట్టుకుంటేనే కాలిపోయేంత విద్యుత్ ప్రసారం జరిగే ఈ నియంత్రికలపైనే కొందరి కన్నుపడింది.

అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు

పొలంలో ఉండే బోరు ఉన్నట్టుండి ఆగిపోవడంతో రైతన్నలు కరెంట్ పోయి ఉంటుందని, కాసేపు ఆగితే మళ్లీ వస్తుందిలే అని ఎదురుచూశారు. సాయంత్రమైనా కరెంట్ ఊసు లేకపోవడంతో ఏదైనా మరమ్మతులు చేస్తున్నారేమోనని లైన్‌మెన్‌కు ఫోన్ చేయగా అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది. మరి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఫ్యూజ్ ఏమైనా పోయి ఉంటుందని అక్కడికి వెళ్లి చూసిన రైతన్నలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎందుకంటే అసలు అక్కడ ట్రాన్స్‌ఫార్మరే లేదు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా స్తంభం వద్ద ఎత్తులో ఉండాల్సిన ట్రాన్స్‌ఫార్మర్ కాస్త పక్కన పొలాల్లో కిందపడి ఉండటం చూసి వారు అయోమయానికి గురయ్యారు. ఇదంతా దోపిడీ దొంగల పనేనని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కూలీ డబ్బులు సరిపోక దొంగతనాలు

నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన షేక్ చాంద్‌పాషా, సాబూనగర్‌కు చెందిన సాయికిరణ్, పీఏపల్లికి చెందిన రమావత్ సూర్య హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్, ఇంజాపూర్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడిన వీరంతా స్నేహితులుగా మారారు. కూలీ పనుల డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పొలాల్లో ఉండే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అయితే ఎవరూ కాపలా ఉండరని, వాటిని దోచుకుంటే అడిగే వాళ్లే లేరని పక్కా ప్రణాళికతో దోపిడీలు చేయడం ప్రారంభించారు.

విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు

నల్గొండ జిల్లా వేములపల్లి మండలంలోని నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై ఉన్న ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 500 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈ ముఠా ధ్వంసం చేసి అందులోని 300 కిలోల రాగి, 250 లీటర్ల ఆయిల్ ఎత్తుకెళ్లిపోయారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా అనేక విషయాలు వెలుగు చూశాయి. వీరి పై తెలుగు రాష్ట్రాల్లో 29 కేసులుండగా తెలంగాణలోనే 25 ట్రాన్స్‌ఫార్మర్లు కొల్లగొట్టారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 18 ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి మాయం చేశారు. వేములపల్లి, వాడపల్లి, మాడ్గుల పల్లి, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ, తిరుమలగిరి సాగర్, హాలియా, త్రిపురారం, కనగల్, చింతపల్లి, నేరెడుగొమ్ము, దేవరకొండ ప్రాంతాల్లో ఈ ముఠా దొంగతనాలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బీజేపీ కంచుకోటలో నేడే కేటీఆర్ భారీ రైతు గర్జన

నిర్మల్ ఎన్టీఆర్ స్టేడియంలో బీఆర్ఎస్ సభ..!

అందులో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న వరస 'రైతు గర్జన' సభలు రాష్ట్ర రాజకీయాల్లో నూతన సంచలనం సృష్టిస్తున్నాయి. రైతులకు కొండంత భరోసా కల్పిస్తూ, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కేటీఆర్ చూపిస్తున్న సమర్థవంతమైన నాయకత్వం మరియు రాజకీయ పరిణతి పట్ల సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ప్రజా ఉద్యమ ప్రయాణంలో భాగంగా ఆదిలాబాద్ వేదికగా నిర్వహించిన 'రైతు గర్జన' సభ అద్భుత విజయాన్ని సాధించింది. మాజీ మంత్రి జోగు రామన్న నేతృత్వంలో రూపుదిద్దుకున్న ఆ సభకు ఉమ్మడి జిల్లా మూలమూలల నుంచి రైతాంగం, బీఆర్ఎస్ శ్రేణులు భారీ స్థాయిలో తరలివచ్చారు. సభలో కేటీఆర్ ప్రసంగించిన తీరు, రైతు సమస్యలపై ఆయన చూపిన నిబద్ధత విశ్లేషకులను సైతం ఆకట్టుకుంది. సాగునీరు, ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకం అమలు మరియు కాళేశ్వరం జలాల వినియోగం వంటి అంశాలపై ఆయన స్పందించిన తీరు క్షేత్రస్థాయిలో రైతుల్లో తీవ్ర చైతన్యాన్ని నింపింది. ప్రస్తుత పరిస్థితి ప్రకృతి సృష్టించినది కాదని, కేవలం పరిపాలనా లోపాల వల్ల ఏర్పడిందేనని ఆయన తేల్చిచెప్పారు. అదే ఉద్యమ ఉత్సాహంతో నేడే నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియం వేదికగా భారీ 'రైతు గర్జన' సభకు సర్వం సిద్ధమైంది. బీఆర్ఎస్ అగ్ర నాయకుడు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ సభ కోసం నిర్మల్ గడ్డపై కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్టీఆర్ స్టేడియం పరిసర ప్రాంతాలతో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి వేలాదిగా తరలివచ్చే రైతులు, పార్టీ శ్రేణులతో నిర్మల్ పట్టణం గులాబీ మయమైంది. ఈ సభ విజయవంతం అయిన అనంతరం తదుపరి రణభేరిగా ఈ నెల 18న నిజామాబాద్ వేదికగా మరొక భారీ రైతు గర్జన సభను నిర్వహించేందుకు బీఆర్ఎస్ పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ సభల వేదికల ఎంపిక వెనుక బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం చూపుతున్న ధీటైన రాజకీయ వ్యూహం స్పష్టమవుతోంది. ఉత్తర తెలంగాణలో పట్టు నిలుపుకున్న బీజేపీ కంచుకోటల్లోకే నేరుగా వెళ్లి ఎన్టీఆర్ స్టేడియం వంటి ప్రజా వేదికలపై సభలను ఏర్పాటు చేయడం బీఆర్ఎస్ నైతిక ధైర్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ఒకవైపు రైతుల పక్షాన బలమైన గొంతుకగా నిలబడుతూనే, మరోవైపు ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను కేటీఆర్ తన సుడిగాలి పర్యటనలతో పటాపంచలు చేస్తున్నారు. బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే ప్రజలను చైతన్యవంతం చేస్తూ బీఆర్ఎస్ తన ప్రాబల్యాన్ని మరింత బలపరుచుకుంటోంది. రైతుల హక్కుల సాధన కోసం కేటీఆర్ సాగిస్తున్న ఈ పోరాటం అటు అధికార కాంగ్రెస్‌తో పాటు ఇటు బీజేపీకి కూడా తీవ్ర రాజకీయ సవాలుగా మారింది. నిర్మల్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఈ భారీ సభ బీఆర్ఎస్ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపుతుందని, కేటీఆర్ నాయకత్వంలో రైతు ఉద్యమం మరింత ఉధృతంగా ముందుకు సాగుతుందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి..

ఈపీఎఫ్ఓ కీలక భేటీ కనీస పెన్షన్ రూ.3,000కు పెంపు

ఈ భేటీలో ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ కింద ప్రస్తుతం ఇస్తున్న కనీస నెలవారీ పింఛనును రూ.1,000 నుండి రూ.3,000 వరకు పెంచే అవకాశం ఉందనే వార్త తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి ఈ సీబీటీ సమావేశం గుజరాత్‌లోని గిర్‌లో జరగాల్సి ఉండగా కొన్ని పరిపాలనా కారణాల వల్ల వేదికను ఢిల్లీకి మార్చారు. నవంబర్ 4, 2026 నాటి లేఖ ప్రకారం రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ సుబ్రతా భౌమిక్ ఈ భేటీకి సంబంధించిన వివరాలను సీబీటీ సభ్యులందరికీ అధికారికంగా తెలిపారు. ఈ సమావేశంలో కనీస ఈపీఎస్ పెన్షన్ పెంపు అంశమే ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కార్మిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపిన తర్వాతే కనీస పింఛనును రూ.3,000కి పెంచే అంశంపై ఒక స్పష్టతకు వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కాబట్టి ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభించే వరకు పింఛనుదారులు ఈ రూ.3,000 పెంపు వార్తను కేవలం పరిశీలనాత్మక ప్రచారంగానే భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. సెప్టెంబర్ 2014 నుంచి కనీస నెలవారీ పింఛను రూ.1,000 వద్దే నిలిచిపోయింది. మరోవైపు నిత్యావసరాల ధరలు, వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో ఈ కొద్ది మొత్తంతో జీవనం సాగించడం అసాధ్యమని పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కనీస పింఛనును కనీసం రూ.7,500కి పెంచి దానికి కరువు భత్యా జోడించాలని వివిధ ఉద్యోగ, పింఛనుదారుల సంఘాలు ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. ఈపీఎస్ అనేది అర్గనైజ్డ్ రంగంలోని ఉద్యోగుల కోసం ఈపీఎఫ్ఓ ద్వారా నిర్వహించబడే రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్. ఉద్యోగి జీతం నుంచి ప్రతి నెలా 12 శాతం పీఎఫ్ ఖాతాకు జమ కాగా, యజమాని కూడా అంతే సమానంగా 12 శాతం విరాళం అందిస్తారు. యజమాని చెల్లించే 12 శాతంలో 8.33 శాతం నిధులు ఈపీఎస్ ఖాతాకు, మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు వెళ్తాయి. ప్రస్తుతం కనీస పింఛను రూ.1,000గా ఉన్న నేపథ్యంలో నవంబర్ 19న జరిగే సీబీటీ సమావేశం తర్వాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ సుదీర్ఘ లబ్ధిదారుల నిరీక్షణకు మోడీ ప్రభుత్వం ఎలాంటి ముగింపు పలుకుతుందో వేచి చూడాలి...

పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో హైటెక్ చోరీ

అలాగే దాదాపు 4 నుంచి 5 లక్షల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీ ఘటన సోమవారం రాత్రి జరిగింది. మంగళవారం ఉదయం యథావిధిగా దుకాణాన్ని తెరవడానికి వచ్చిన యజమాని కుమారుడు అజయ్ చౌదరి, గోడకు ఉన్న కన్నాన్ని చూసి షాక్‌కు గురయ్యాడు. వెంటనే తన తండ్రి శేషమాల్ చౌదరికి సమాచారం అందించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు, క్లూస్ టీం సహాయంతో ఘటనా స్థలంలో కీలక ఆధారాలను సేకరించారు.

పోలీసులకు సవాల్‌గా మారిన కేసు

ఈ జగదాంబ జ్యువెలరీ షాపు ఏకంగా పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే ఉండటం గమనార్హం. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న దుకాణంలోనే ఇంత పెద్ద ఎత్తున దొంగతనం జరగడం స్థానిక వ్యాపారుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గతంలో కూడా ఇదే దుకాణంలో చోరీకి యత్నించారని, యజమానిపై దాడి కూడా చేశారని స్థానికులు పేర్కొన్నారు. బాధితులు మాట్లాడుతూ.. "దీపావళి రోజు పూజ చేసుకుని వెళ్లిపోయాం. సోమవారం షాపు తీయలేదు. మంగళవారం వచ్చి చూసేసరికి కన్నం వేసి 8 కిలోల వెండి, నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు త్వరితగతిన దర్యాప్తు చేసి దొంగలను పట్టుకుని మాకు న్యాయం చేయాలి" అని కోరారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇస్తూ, వ్యాపారులు తగిన జాగ్రత్తలు వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు...

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

-బియ్యం కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు

-జిల్లా వ్యాప్తంగా 50 దుకాణాల్లో తనిఖీలు.

-9 కేసులు నమోదు

-ప్రతి దుకాణం ఎదుట ధరలు, రోజువారీ నిల్వ వివరాల బోర్డు ఏర్పాటు చేయాలి

-బియ్యం ధరలపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో బియ్యం కృత్రిమ కొరత సృష్టించకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించేలా వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బియ్యం అక్రమ నిల్వలకు పాల్పడినా, అధిక ధరలకు విక్రయించినా సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్టోబర్ 30న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ పరిధిలోని పలు హోల్‌సేల్, రిటైల్ బియ్యం దుకాణాల్లో క్షేత్రస్థాయి అధికారులు విస్తృత ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తహశీల్దార్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు దుకాణాలు, గోదాముల్లోని బియ్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ధరల పట్టికలు, తూకాలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం బీపీటీ /కే ఎన్ యం రకం బియ్యం మిల్లు వద్ద కిలో రూ. 62, హోల్‌సేల్ ధర రూ. 64, రిటైల్ ధర రూ. 66గా, ఆర్ ఎన్ ఆర్ /తెలంగాణ సోనా రకం బియ్యం మిల్లు వద్ద కిలో రూ. 70, హోల్‌సేల్ ధర రూ. 72, రిటైల్ ధర రూ. 74గా, హెచ్ యం టీ /జై శ్రీరామ్ రకం బియ్యం మిల్లు వద్ద కిలో రూ. 75, హోల్‌సేల్ ధర రూ. 77, రిటైల్ ధర రూ. 79గా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. వ్యాపారులు ఈ ధరలకు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రతి దుకాణం, మిల్లు ఎదుట వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా రోజువారీ బియ్యం నిల్వ వివరాలు, ప్రభుత్వం నిర్ణయించిన విక్రయ ధరలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ లైసెన్స్, ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతిపత్రాలను తనిఖీ అధికారులకు చూపించేందుకు సిద్ధంగా ఉంచాలని, రోజువారీ కొనుగోళ్లు, అమ్మకాల వివరాలను స్టాక్ రిజిస్టర్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. 26 కిలోల బియ్యం బస్తా పేరుతో 24 లేదా 25 కిలోల బియ్యం విక్రయించినట్లయితే మోసపూరిత కొలతల చట్టం ప్రకారం కేసులు నమోదు



చేస్తామని హెచ్చరించారు.నవంబర్ 4, 2026 నాటికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 బియ్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 9 కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, అక్రమ నిల్వలు, ధరల ట్యాంపరింగ్, తూకాల్లో తేడాలు, రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తిస్తే నిత్యావసర సరుకుల చట్టం (Essential Commodities Act) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలి

-ఆసుపత్రిలో ఆహారం, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-ప్రతి రోగికి ఆరోగ్య కార్డులు, వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి

-వైద్యులు, సిబ్బంది ఇదే అంకితభావంతో సేవలందించాలి

-పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 10(తెలంగాణ పత్రిక)

పెద్దపల్లిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో ఆహారం, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి ఓపీ వార్డు, లేబర్ రూమ్, క్యాజువాలిటీ విభాగం, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా విభాగాల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న చికిత్స, వైద్యులు, సిబ్బంది విధుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, మందులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, రోగులకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు, విధుల పట్ల చూపుతున్న అంకితభావాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

ఆహారం, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అందించే ఆహారం నాణ్యంగా, పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. వంటశాల, ఆహార తయారీ ప్రాంతాలు, భోజన ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు నాణ్యమైన ఆహారం అందుతున్నదీ లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆసుపత్రి వార్డులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని, ఎక్కడా అపరిశుభ్రత కనిపించకుండా అవసరమైన



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.

ప్రతి రోగికి ప్రభుత్వ వైద్య పథకాల ప్రయోజనాలు అందించాలి

పేద, నిరుపేద రోగులకు ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన వైద్య సహాయం సకాలంలో అందేలా చూడాలని, అవసరమైన మార్గదర్శకత్వం కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సమస్యలను సానుకూలంగా స్వీకరించి, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంథని పట్టణంలో రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

-రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు పనులు త్వరగా పూర్తి చేయాలి

-మంథని--గోదావరిఖని రహదారి, పుష్కర ఘాట్, మహాలక్ష్మి ఆలయ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి

-మంథని పట్టణంలో రోడ్డు నిర్మాణ, విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

గోదావరి పుష్కరాల దృష్ట్యా మంథని పట్టణంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ, విస్తరణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు .మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని మున్సిపల్ పరిధిలోని మంథని--గోదావరిఖని రహదారి నిర్మాణ పనులను, పుష్కర ఘాట్ సమీపంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, మహాలక్ష్మి ఆలయ రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,మంథని పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మంథని--గోదావరిఖని రహదారి, పుష్కర ఘాట్ సమీపంలోని రోడ్డు నిర్మాణ పనులు, మహాలక్ష్మి ఆలయ రోడ్డు విస్తరణ పనులను నిర్దీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ప్రజలకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణ, విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఈ పర్యటనలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

జగిత్యాల, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5,75,000/- (ఐదు లక్షల డెబ్భై ఐదు వేల రూపాయలు) విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.



కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక చేయూత

-మానవత్వంతో రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన ఎలిమిశెట్టి నరేష్



తెలంగాణ పత్రిక, చారకొండ:

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన అంకిళ్ల అర్జున్ మూడు రోజుల క్రితం మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న ఎలిమిశెట్టి నరేష్ అన్న మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయారు.కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ నరేష్ చేసిన సహాయం పలువురి ప్రశంసలు అందుకుంది.కష్ట సమయంలో తోడుగా నిలవడమే నిజమైన మానవత్వం,మానవసేవే మాధవసేవ అనే సందేశాన్ని ఈ సందర్భంగా చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఆరో వార్డు సభ్యుడు గోరంట్ల మల్లేష్ యాదవ్, అంకిళ్ల వెంకటయ్య (డీలర్), ఏనుముల రామస్వామి, శిరసావాడ గోపాల్, ఎల్క శ్రీకాంత్, బొర్రా శ్రీను, అంకిళ్ల ప్రవీణ్, మల్లెపాకుల మహిపతి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవల కోసం ఎల్ఓసి అందజేసిన

-కల్వకుర్తి ఎమ్మెల్యే క సిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి నవంబర్ 10 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన గుంత శిరీష ఆంజనేయులు దంపతుల కుమారుడు గుంత సాకేత్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి వెల్జా ల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుడు గుంత ఆంజ నేయులు కుటుంబ సభ్యులకు 600000 ఆరు లక్షల ఎల్ఓసి అందజేశారు.

ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ

ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలని ఆలోచనతో ఎల్ఓసి అందజేస్తుందని , ఎల్ఓసి సహాయం బాధిత కుటుంబాలకుఎంతో ఊరట నిస్తుందని అన్నారు ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎల్ ఓ సి అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి మాజీ ఎంపిటిసి ఏం అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ లు బి . నర్సింలు, అజీజ్, నాయకులు ఏ . వెంకట్ రెడ్డి, ఎం.డి.ఆరిఫ్ వద్దే రాజు పులిజాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.....

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫినిషింగ్ కొరకు సిమెంటు అందజేత



కల్వకుర్తి నవంబర్. 10 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చెందిన పోతుగంటి రామయ్య పోశయ్యకు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు సిమెంటు ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్ మాజీ వార్డు సభ్యులు విటల్ ముదిరాజ్ పుల్లారెడ్డి దశరథం తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

విద్యా వాలంటీర్లకు వేతనాల పంపిణీ



ధర్మసాగర్, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు విద్యా వాలంటీర్లకు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వేతనాలు పంపిణీ చేశారు. గుంటిపల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి నెలకు రూ. 10 వేల చొప్పున వేతనాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు, తల్లిదండ్రుల్లో భరోసా కల్పించేందుకు ప్రైవేట్ తరహాలో విద్యాబోధన, ట్యూషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్వేత సాగర్, రాజేష్, చిట్యాల సునీత, మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకట్రాజం, మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు సట్ల వెన్నెల, పూజారి సుజాత లాలస, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, గై పద్మ తదితరులు పాల్గొన్నారు.

జేసిఐ ఇండియా ఫౌండేషన్ స్కాలర్ షిప్స్ కు ఎంపికైన నాగ్సన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

పాపన్నపేట, నవంబర్ 10: (తెలంగాణ పత్రిక)



2026 సంవత్సరానికి గాను జెసిఐ ఇండియా ఫౌండేషన్స్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్ లో భాగముగా జెసిఐ హైదరాబాద్ ఛాంపియన్ విభాగంలో పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు గోకని భార్గవి,రియాజ్ లు ఎంపికయ్యారని జెసిఐ హైదరాబాద్ ఛాంపియన్ మేనేజర్ కిషోర్ కుమార్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన్ టైమ్ స్కాలర్షిప్ కింద సంవత్సరానికి రూ. 3000 రూపాయలు నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయనీ,ఈ స్కాలర్షిప్ అనేది ఉత్తమ ప్రతిమ కనబరిచిన అనాధ పిల్లలు లేదా సింగిల్ పేరెంట్ గల పిల్లలకి అందించడం జరుగుతుందన్నారు. ప్రతిభ గల ఎంపికైన విద్యార్థులు మరింత పట్టుదలతో చదివి ఉజ్వల భవిష్యత్తును పొందాలని కిషోర్ కుమార్ తెలిపారు.ఈ సంవత్సరమే కాకుండా గత మూడు సంవత్సరాల నుండి నాగసాన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ అందిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్,ఉపాధ్యాయులు బి.అశోక్ కుమార్ జెసిఐ ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆ
డా. పగడాల కాళీప్రసాద్ రావు ఆర్థిక భరోసా

-మృతుల కుటుంబాలకు పరామర్శ.. అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక -- ఆత్మకూరు, నవంబర్ 10:

మండలంలోని గూడెప్పాడ్, పెంచికలపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను బీజేపీ నాయకులు డా. పగడాల కాళీప్రసాద్ రావు పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పెంచికలపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న కొలగాని రాజేందర్, కొలగాని ఐలమ్మలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు, అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి శ్రావణ్ కుమార్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు నరేష్, జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, సముద్రాల రవి, మామూనూరి శ్రీనివాస్, జక్కుల మహేందర్, ఇలాసరపు రత్నాకర్, కొలగాని సుధాకర్, పెండ్యాల సునీల్ రెడ్డి,పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు రూ.18 వేల వేతనం చెల్లించాలి

-డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం

-ఎన్నికల హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 10

దమ్మపేట: గ్రామీణ, పట్టణ ఆరోగ్య వ్యవస్థలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయకుండా వారిని మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా డిసెంబర్ 15 నుంచి సమ్మెకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మంగళవారం ఆశా



కార్యకర్తల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో గండుగులపల్లిలోని ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో వసంత్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు ఉదయం నుంచి రాత్రి వరకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ, సర్వేలు, ఆన్‌లైన్ నమోదు, వివిధ లక్ష్యాలతో కూడిన పనులు, అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇంతటి శ్రమ చేస్తున్నప్పటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెరగకపోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళనలు చేపడుతున్న ఆశా కార్యకర్తలపై నిర్బంధ చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుంచి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా కమిటీ సభ్యులు సునీత, శారద, భాగ్యమ్మ, అంజలి, రజిని, నాగమణి, జైనాబీ తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుల పాలిట శ్రీరామ రక్ష కాటమయ్య రక్షణ కిట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్ మండల నవంబర్ 10(తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా రాయికల్ మండల అల్లిపూర్ గ్రామంలో రైతు వేదిక దగ్గర అల్లిపూర్, సింగరావు పెట్,కిష్టం పేట, శ్రీరామ్ నగర్ గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల ను గీతా కార్మికులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలువురు మేధావులతో కలిసి పరిశోధనలు చేసి రూపొందించినవే కాటమయ్య రక్షణ కిట్లని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గీత కార్మికుల వృత్తి కత్తి మీద సాము లాంటిదని, తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి గాయపడితే వారికి అందించే నష్టపరిహారం చాలా చిన్నదని అన్నారు. గీత కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించడంతో పాటు చెట్లపై నుంచి పడే ప్రమాదాలను నివారించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. గీత కార్మికులు ఈ రక్షణ కిట్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గం లోని తాటిపల్లి--మోరపల్లి శివారులో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ పాఠశాల ద్వారా 2650 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్న కొందరు సీనియర్ నాయకులే, విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేయడం విచారకరమని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఎన్ని విమర్శలు వచ్చినా అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన

ంగా అందించనున్న ఆసరా పెన్షన్లలో అర్హులైన గీత కార్మికులకు కూడా పెన్షన్లు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ కుల సంఘాల అభివృద్ధికి, గీత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రవీందర్ రావు సర్పంచులు గౌతమి వెంకటేష్, ఆకుల అంజయ్య గౌడ్,శ్రీరామ్ జయ కృష్ణ మూర్తి,పాక్స్ చైర్మెన్ లు తంగెళ్ల రమేష్,శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి,శేఖర్ రెడ్డి ఎక్సైజ్ శాఖ అధికారులు సీనియర్ నాయకులు శ్రీనివాస్, మహేందర్, రాజేష్, జిల్లా ఎస్టీ సెల్ సురేందర్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముఖీద్,స్పందన, తిరుపతి గౌడ్,రవి గౌడ్ ,గౌడ సంఘం సభ్యులు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ముధోల్: 10నవంబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డీ. వెంకట మాధవరావు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా కార్యాలయంలోని భూ రికార్డులు, వివిధ ఫైళ్లను పరిశీలించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని సిబ్బందికి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న భూ సర్వే వివరాలు గురించి తహసిల్దార్ శ్రీలత ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలోని రికార్డుల గదిని క్షుణంగా పరిశీలించి



రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణ తిరిగి పలు సలహాలు సూచనలు అందజేశారు. తహసిల్దార్ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు, ఆర్ ఐ సత్యనారాయణ పటేల్ తోపాటు రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

కోటగిరిలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 10.

కోటగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, యాద్గార్పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు భూములకు సంబంధించిన హక్కులు, భూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించేందుకు తహసిల్దార్ గంగాధర్ ఆధ్వర్యంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... భూ భారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను రైతులకు వివరించారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూ రికార్డుల సవరణలు, వారసత్వ



భూ హక్కులు, భూ వివాదాల పరిష్కారానికి సంబంధించిన విధానాలను వివరించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను భద్రపరుచుకోవాలని, భూ రికార్డుల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని, ఈ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ వేముల నవీన్, యాద్గర్పూర్ గ్రామ సర్పంచ్ గౌస్ ఉప సర్పంచ్ లాలయ్య రెవెన్యూ అధికారులు నిజామాబాద్ ఏడి సర్వేర్ శ్రీనివాసులు బోధన్ డిఐ దత్తు ఎడి ఆఫీస్ సిబ్బంది ఆర్ఐ సునీల్ జిపిఓ సుదర్శన్, కోటగిరి మండల సర్వేర్ సునీల్ రాథోడ్ రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవం

-మోడల్ హౌస్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.. పేదల గృహ కల సాకారానికి ప్రభుత్వం కృషి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన మండల స్థాయి మోడల్ హౌస్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడల్ హౌస్‌ను సందర్శించి, ఇంటి నిర్మాణ నమూనా, సౌకర్యాలు, నిర్మాణ నాణ్యతను పరిశీలించారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, నాణ్యమైన నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. మోడల్ హౌస్ ద్వారా లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పద్ధతులు, అందులో





కల్పించే సౌకర్యాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, షాబాద్ సర్పంచ్ జి. అశోక్, ఉప సర్పంచ్ రాహుల్ గుప్తా, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. అదేవిధంగా పీడీ హౌసింగ్ డి. చాప్ల నాయక్, హౌసింగ్ సీఈ ఈశ్వరయ్య, ఎంపీడీవో అపర్ణ, చేవెళ్ల ఎంపీడీవో బన్సీలాల్, తహసీల్దార్ అన్వర్, డీఈ శైలజ, ఎంపీఓ నాసరయ్య, ఏఈ సాయి, చేవెళ్ల ఏఈ శ్రీనివాస్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, షేర్ వాన్ టెక్నాలజీ ద్వారా మోడల్ హౌస్ నిర్మించిన బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

-అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలి.. అధికారులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక)

శంకర్‌పల్లి మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో





పాటు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకురావాలని, అధికారులు వాటిపై సత్వరమే స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.

అంగన్వాడీల పోషకాహారంతో ఎంతో మేలు



-అంగన్వాడీల సేవలు సద్వినియోగం చేసుకోవాలి
-సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-గర్భిణులకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 10

గంగారావుపేట మండలం అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారంతో పిల్లలు, గర్భిణులకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. గంభీరావుపేట మండలం గజసింగవరంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పది నిమిషాల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రానికి ఎంత మంది పిల్లలు వస్తున్నారో ఆరా తీసి.. వారి ఎత్తు, బరువు చూసి.. ఆరోగ్య కార్డుల్లో వివరాలు నమోదు చేసిన తీరును పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, మందులు పరిశీలించి.పలు సూచనలు చేశారు. పలువురు గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం పది నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కొనసాగిస్తున్నామని, కేంద్రాల్లో సేవలు, వసతులు మెరుగుపరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ





కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. సామ్, మామ్ పిల్లలపై సర్పంచ్, అంగన్వాడీ కేంద్రం బాధ్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ వారు తయారు చేసిన బాలామృతం, బాలామృతం ప్లస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బాలామృతం ప్లస్ తో పిల్లలకు ఇష్టమైన ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలని తెలిపారు. నీరు వేడి చేసి చల్లారిన తర్వాత ఇవ్వాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. పిల్లల ఆరోగ్యం, చదువు భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు.

ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

గర్భిణులు బాలింతలు మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.

ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్యం అందించాలి

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు, సరిగా మాట్లాడలేని పిల్లలు, రక్తహీనత, పోషకాహారం లోపం గల పిల్లలను బాల భరోసా కింద అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి ..ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు కరీంనగర్, హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంఈఓ డీఓ రాజేందర్, సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు బోర్వెల్ రీఛార్జ్

-అష్ట గ్రామాన్ని సందర్శించిన జిల్లా అధికారి



ముధోల్: 10నవంబర్(తెలంగాణ పత్రిక)

భూగర్భ జలాలను పెంపొందించుకునేందుకు బోర్వెల్ రీఛార్జ్ చేసుకోవాలని జిల్లా ఏపీడి నాగార్జున్ అన్నారు. మంగళవారం మండలంలోని అష్ట గ్రామంలో సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ చేపట్టిన పశువుల తొట్టి, పంట కుంట, బోర్వెల్ రీఛార్జ్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు.బోర్‌వెల్ రీఛార్జ్ ద్వారా వర్షపు నీటిని శాస్త్రీయ పద్ధతిలో భూగర్భంలోకి పంపించడం వల్ల భూగర్భ జలాల నిల్వలను పెంచే అవకాశం ఉంటుంది.వివిజీ రాంజీ పథకంలో భాగంగా గ్రామపంచాయతీల అవసరాలకు అనుగుణంగా నీటి సంరక్షణ పనులను ప్రణాళికలో బద్దంగా చేసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండ దన్నారు. గ్రామంలో ఖాళీ భూముల్లో పశువులకు అవసరమైన మేత కోసం విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు వివిజి రాంజీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుష్కర ఘాట్లు,వ్యవసాయ రహదారులు, గ్రామాభివృద్ధి పనులపై సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మహిళ సమైక్య భవనానికి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి రమణ, ఏపీఓ శిరీష, ఐకెపి ఎపిఎం గురుచరణ్, సీసీ గంగారెడ్డి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు యోగేష్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆంజనేయ మాలధారణ, పూజ నామ పుస్తకావిష్కరణ



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 10:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోనీ భక్తాంజనేయ దేవాలయంలో మంగళవారం 100 మంది ఆంజనేయ మాలధారణ చేశారు. ఈ సందర్భంగా ముత్యాలు గురుస్వామి పూజారులకు,భక్తులకు మాలధారణ గావించి ఆంజనేయ భజన పాటలతో కూడిన పుస్తకాలను అందజేశారు. మాలధారణ గావించిన స్వాములు నిత్యం పూజలు చేస్తూ భజన పాటలు నేర్చుకొని ఆలపించాలని కోరారు. దేవుని ధ్యానంలో ఉంటూ నిత్యం గురుస్వాముల సలహాలు సూచనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గురుస్వాములు దసురు, గురు గురుస్వామి,చిన్న గురు గురుస్వామి,దాసరాజు జయరాజుగురుగురుస్వామి, ,రమేష్, విజయ్, మురళి, శివ, జగన్, సాయి గణేష్ లు పాల్గొనగా రాజేంద్ర ప్రసాద్ బహుకరించిన పుస్తకాలను అందజేశారు..

అగ్నిప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆర్థిక సహాయం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 10

జయ శంకర్ భూపాలపల్లి పట్టణంలోని గణేశ్ చౌక్‌లో ఫారెస్ట్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారి ఫుట్‌పాత్‌పై తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకుని పూల వ్యాపారం చేసుకుంటున్న నాలుగు దుకాణాలు దీపావళి రోజు రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధం కాగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. బాధితులను పరామర్శించి, కాలిపోయిన షెడ్లను పరిశీలించారు. బాధితులను ప్రభుత్వం తరఫున ఆదుకునేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.వెంటనే తహసీల్దార్ కి ఫోన్ చేసి, నష్టపోయిన వ్యాపారులకు త్వరగా సహాయం అందించాలని కోరారు. అనంతరం పర్ధం చంద్రకళ భూమయ్య, ఇర్ణాల జానీ, ఇర్ణాల లక్ష్మి, మల్లికార్జున్ కు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారికీ ఒక్కరికి రూ. 5000/- చొప్పున రూ. 20,000/- ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

అయ్యప్ప పడిపూజకు కేటీఆర్‌కు ఆహ్వానం

-ఆహ్వాన పత్రిక అందజేసిన బీఆర్ఎస్ నాయకుడు గుర్ల తిరుమలేష్



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక)

ఈ నెల 15వ తేదీన శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతాజీ నగర్‌లోని గుల్మోహర్ పార్క్‌లో నిర్వహించనున్న శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఆ పార్టీ నాయకుడు గుర్ల తిరుమలేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను కలిసి పడిపూజ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్ల తిరుమలేష్‌కు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శంకర్, వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

సంతోష్‌కు ఉపాధ్యాయుల ఆపన్నహస్తం

-ప్రమాదంలో గాయపడిన సీఆర్‌పీకి రూ.53,500 ఆర్థికసాయం



పెద్దవంగర నవంబర్ 10:తెలంగాణ పత్రిక

మండల విద్యా వనరుల కేంద్రంలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్న వేముల సంతోష్ ఇటీవల కారు ప్రమాదంలో గాయపడటంతో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మండల ఉపాధ్యాయ మిత్రులు మానవతా దృక్పథంతో స్పందించి సంతోష్‌కు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయ మిత్రుల తరఫున సుమారు రూ.46,000 ఆర్థిక సహాయాన్ని మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్ చేతుల మీదుగా సంతోష్‌కు అందజేశారు. అలాగే చిట్యాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూ.7,500 ఆర్థిక సహాయాన్ని కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్ ద్వారా అందించారు.ఈ సందర్భంగా సంతోష్ తనకు ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంతోష్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఉపాధ్యాయ ప్రతినిధులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో పి ఆర్ టి యు ప్రతినిధి యాకూబ్ పాషా, టి పి టి ఎఫ్ ప్రతినిధులు చిక్కాల సతీష్, చిరంజీవి, యు టి ఎఫ్ ప్రతినిధి వెంకన్న, టి పి యు ఎస్ ప్రతినిధి మధుసూదన్ రెడ్డి, సి ఆర్ పి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నిస్సహాయులకు న్యాయాన్ని అందించడమే న్యాయసేవల ముఖ్య ఉద్దేశ్యం

-తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరీ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 10



న్యాయాన్ని పొందలేని నిస్సహాయులకు ఉచితంగా, సమర్థవంతంగా, సత్వరంగా న్యాయాన్ని అందించడమే న్యాయ సేవాధికార సంస్థల ముఖ్య ఉద్దేశ్యం అని తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్.పం చాక్షరీ తెలిపారు. జాతీయ న్యా యసేవల దినోత్సవం మరి యు సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మొగుళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతు సమాజంలో అణగారిన వర్గాలకు తొడ్పాటును అందించడం న్యాయ సేవల చట్టం యొక్క ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టీ లు, మహిళలు, చిన్నపిల్లలు, వయోవృద్దులు న్యాయ సహాయాన్ని పొందడానికి అర్హులు అని జడ్జి తెలిపారు. చిన్న పిల్లలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యం తో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమం రూపొందించారాని వారు అన్నారు. చిన్న పిల్లల పై జరిగే పొక్సో ఘటనలు నిర్ములన జరగాలని, సైబర్ నేరల నుండి వారిని రక్షించాలని జడ్జి పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిర్ములన జరగాలని, ఉచిత, నిర్భంద విద్య హక్కు చట్టం మరియు బాల కార్మిక చట్టాల పై అవగాహనా కలిగి ఉండాలని వారు పేర్కొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి తాడూరి మహతి వైష్ణవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల, సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, మొగుళ్లపల్లి ఎస్సై ఎం. సురేష్, ఎం. ఈ. వో కుమార స్వామి, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ వెంకన్న, ఎంజేపీ స్కూల్ ఇంచార్జి విజయ్ కుమార్ (జూశ్రీజ) పారా లీగల్ వాలంటీర్లు మంగళపల్లి శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తక్కువ ధరలకే ఎరువులు విత్తనాలు అందించడమే లక్ష్యం

-హాకా రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ సమీపంలోని ఏ.ఆర్ గార్డెన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హాకా రైతు సేవా కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు తక్కువ ధరలకు ఎరువులు విత్తనాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో హాకా రైతు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. వానా కాలం వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. నేడు పాక్స్ జగిత్యాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చల్గల్ లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో అత్యధిక మొక్కజొన్న పంట కొనుగోలు చేయటం జరిగిందని తక్కువ సమయంలో పండే పంటలు పండించే విదంగా ఆలోచన చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని సాగులో విద్యుత్ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు బాల ముకుందం జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొలిశెట్టి గంగారెడ్డి నాయకులు సమీండ్ల శ్రీనివాస ఏఓ తిరుపతి నాయక్ కోటగిరి మోహన్ గంగన్న నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముందే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలి

-యువ నాయకులు బోనగిరి రాజేష్ డిమాండ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

(తెలంగాణ పత్రిక) నవంబర్ 10



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నప్పటికీ, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగాల హామీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని బోనగిరి రాజేష్ తీవ్రంగా విమర్శించారు. గ్రూప్స్, డీఎస్సీ, ఎఫ్‌బీఓ, జీపీఓ తదితర ఉద్యోగాలతో పాటు డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఇప్పటి వరకు ఒక్క సమగ్ర జనరల్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకపోవడం నిరుద్యోగ యువతలో తీవ్ర నిరాశకు కారణమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం, నోటిఫికేషన్ల పేరుతో వేల రూపాయల దరఖాస్తు రుసుములు వసూలు చేస్తూ వారిపై అదనపు ఆర్థిక భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో అప్పులు చేసి కోచింగ్‌లు తీసుకుంటూ, పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కష్టాలను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, కేవలం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఆ తర్వాత నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని విమర్శించారు. కావున, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలను వెల్లడించి, వాటి భర్తీకి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని బోనగిరి రాజేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగుల కోసం ప్రత్యేక జనరల్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, దరఖాస్తు రుసుములను తగ్గించి నిరుద్యోగులకు ఆర్థిక భారం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు చేయాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముందే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించి, డిగ్రీ అర్హతతో ప్రత్యేక జనరల్ నోటిఫికేషన్ విడుదల చేయాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని యువ నాయకులు బోనగిరి రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు ముందుకు వెళ్లాలి



-వరి సాగు చేయవద్దు
-ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పు ధాన్యాలు వేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-పలువురు ఉత్తమ రైతులకు సన్మానం

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 10 జిల్లాలో





గంబీరావుపేట.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు వైపు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు నగర్ లో కేతు బచావో అభియాన్ ఎల్ నినో ప్రభావం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల ఆయిల్ పామ్ మొక్కలు నాటిన పలువురు రైతులను సన్మానించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..

సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరి సాగు చేయవద్దని సూచించారు. వరి సాగు చేస్తే నీరు భారీగా అవసరమని వెల్లడించారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పొడి ఎండ వాతావరణంతో రాను రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వివరించారు. గంభీరావ్‌పేట మండలంలో గత ఏడాది భూగర్భ జలాలు 5.96 మీటర్ల లోతులో ఉండేవని, ఈ ఏడాది 8.39 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయని తెలిపారు. దీంతో గత నెలలో విద్యుత్ వినియోగం 25 శాతం పెరిగిందని వెల్లడించారు. రైతులు మంచి ఆదాయం వచ్చే.. నీటిని తక్కువగా వినియోగించే పంటలు సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ లో మొదటి మూడు ఏండ్లు అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్, మొక్కలు ఇస్తామని తెలిపారు. వీటి సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు వాడి నీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ కు టన్ను ధర ప్రస్తుతం 22 వేల 658 ఉందని వెల్లడించారు. అలాగే జిల్లాకు దగ్గర్లోనే సిద్దిపేటలో జిల్లాలో ఆయిల్ ప్లాన్ ఫ్యాక్టరీ ఉందని వివరించారు. ఆయిల్ ఫామ్ ఉత్పత్తులు సేకరించే కేంద్రం మండలంలోనే ఉందని గుర్తు చేశారు. జిల్లాలో గత సీజన్లో అవగాహన సదస్సులు, కార్యక్రమాలతో 40 వేల ఎకరాల వరకు వరి సాగు తగ్గిందని, 700కు పైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులోకి వచ్చిందని తెలిపారు. పంటల మార్పిడితో నేలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇల్లు, వ్యవసాయ క్షేత్రాల వద్ద నీటి, విద్యుత్ వృథాను అరికట్టాలని పిలుపు నిచ్చారు.

తెలంగాణ జలసిరి పనులు

వీబీజీరామ్ జీ కింద జిల్లాలో తెలంగాణ జలసిరి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పామ్ పాండ్ లు నిర్మించుకోవాలని పేర్కొన్నారు.దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, పంటల సాగుకు ఉపయోగపడతాయని తెలిపారు. కొందరు రైతులు వాటిలో చేపలు పెంచుతూ ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత సూపర్ ఎల్ నినో ప్రభావంతో రైతులు నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పిట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గడ్డం సుభాష్

ముధోల్:10నవంబర్(తెలంగాణ పత్రిక)





సమాజ సేవకుడు, ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా, సాటి మనిషికి కష్ట సమయంలో ఆదుకొని మరోసారి సమాజ సేవకుడు గడ్డం సుభాష్ పలువురి మన్ననలు పొం దాడు.వివరాల్లోకెళితే మండల కేంద్రానికి చెందిన లావణ్య అనే గర్భిణికి రాత్రి పురిటి నొప్పులు వచ్చాయి. కుటుంబీకులు సుభాష్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలి యజేయగా వెంటనే సొంత వాహ నంలో గర్భిణీకి భైంసా ఆసుపత్రికి తీసుకెళ్లడంతో సాధారణ ప్రసవం తో పండంటి మగబిడ్డ కు జన్మని చ్చింది.దీంతో కుటుంబీకులు మా ట్లాడుతూ అత్యవసర సమయంలో భరోసాగా..అండగా ఉంటూ సుభాష్ ఆసుపత్రికి తీసుకెళ్లడం, ఉచిత వైద్య సేవలను అం దించడంతో కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఆపద్బాంధవుడిగా ఎలాంటి స్వార్థం లేకుండా సేవలు చేయడంపై పలువురు గడ్డం సుభాష్ ను అభినందించారు.

నేర నియంత్రణపై నిఘా ఉంచుతూ.. ప్రజలకు మెరుగైన సేవలందించాలి

-ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 10:





ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను సమీక్షించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులు,రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కేసులకు సంబంధించిన వాహనాలను భద్రపరచాలని ఆదేశించారు.పోలీస్ అధికారులు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామాల్లో రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణయే లక్ష్యంగా ప్రతి రోజు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ ఉపేంద్ర చారి, లక్పతి, సిబ్బంది ఉన్నారు.

బోయినపల్లి. పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక నవంబర్ 10:





జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు,నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. ప్రతి కేసులో నిబంధనల ప్రకారం సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఈసందర్భంగా. ఎస్పీ మాట్లాడుతూ. వివిధ సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సమస్యలపై తక్షణమే స్పందించి చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నేర నియంత్రణే లక్ష్యంగా పెట్రోలింగ్ , రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని, రౌడీషీటర్లు, పాత నేరస్తులు, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా గ్రామాల్లో, విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహన వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్పీ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణలో రైతులకు న్యాయం చేయాలి

-ఎకరాకు రూ.కోటి పరిహారం చెల్లించాలి..
సాగునీటి హామీపై ప్రభుత్వం
లిఖితపూర్వక ప్రకటన చేయాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక)



లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ విషయంలో రైతుల ప్రయోజనాలను విస్మరిస్తే సహించేది లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా,షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చౌదరిగూడ మండలంలో నిర్వహించిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ గ్రామసభలో ఆయన పాల్గొని రైతుల సమస్యలను ప్రస్తావించారు. రైతుల నుంచి భూములు సేకరించి ప్రాజెక్టు నిర్మించిన అనంతరం నీటిని పరిశ్రమలు, డేటా సెంటర్లకు మళ్లిస్తే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల భూములకు ఎకరాకు రూ.40 లక్షల పరిహారం సరిపోదని, ఎకరాకు రూ.కోటి చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుకు భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, తరతరాలుగా వస్తున్న వారసత్వం, కుటుంబ జీవనాధారమని పేర్కొన్నారు. పూర్వీకుల జ్ఞాపకాలు, భూముల తో ఉన్న అనుబంధాన్ని కేవలం పరిహారంతో భర్తీ చేయలేమన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీటి హామీ ఇవ్వాలి

రైతులు తమ భూములను త్యాగం చేస్తున్నది వ్యవసాయానికి సాగునీరు అందించాలనే ఆశయంతోనేనని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ లిఖితపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాటలకే పరిమితం కాకుండా అధికారికంగా హామీ ఇచ్చి రైతుల్లో విశ్వాసం కల్పించాలని కోరారు.

పరిశ్రమలకు నీటి మళ్లింపుపై స్పష్టత ఇవ్వాలి

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నీటిని డేటా సెంటర్లు, పరిశ్రమలకు మళ్లిస్తారనే అనుమానాలు రైతుల్లో ఉన్నాయని, ప్రభుత్వం వాటిపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. రైతుల భూములతో నిర్మించే ప్రాజెక్టు నీటికి వ్యవసాయ అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా భూములు కోల్పోయే రైతులతో పాటు వ్యవసాయ కూలీల కుటుంబాలకు కూడా న్యాయం చేయాలని, ప్రత్యామ్నాయ ఉపాధి, జీవన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భూసేకరణలో రైతుల కుటుంబాల భవిష్యత్తు, గ్రామీణ వ్యవసాయ వ్యవస్థపై పడే ప్రభావాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏదిర రాజు, వీరన్నపేట ఉపసర్పంచ్ పరిగి శివకుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాల నవీన్, గొల్ల మల్లేష్, రవీందర్ రెడ్డి, భీమయ్య, మండల కార్యదర్శి నరేష్, చనగల యాదగిరి, జె. నరేష్, గిరిజన మోర్చా అధ్యక్షుడు విట్టల్, కృష్ణయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి



1నిబంధనలు ఉల్లంఘిస్తే కార్డుల రద్దు తప్పదు: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)



జిల్లాలో అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అక్రెడిటేషన్ కమిటీ మూడో విడత సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హతలు, నిబంధనల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టులు వృత్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజూ దినపత్రికల ప్రచురణ, హాజరు వివరాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందినట్లు గుర్తిస్తే వాటిని రద్దు చేస్తామని తెలిపారు. అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేయడం, వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కార్డులను వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అక్రెడిటేషన్ కన్వీనర్ మెంబర్, డి పి ఆర్ ఓ ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, రవీందర్, మహేష్, రాజేశ్వర్, అశోక్, నాగరాజు, వసీం, ప్రేమ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఆర్థిక సాయం ప్రకటించాలి

-సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత
-సిపిఐ బంటు వెంకటేశ్వర్లు, పోలేపల్లి ఉదయ్ కుమార్, అంజనపల్లి రామలింగం డిమాండ్



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 10:(తెలంగాణ పత్రిక):-

ఎలినినో ప్రభావంతో ఏర్పడిన కరువును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన కరువు మండలాలకు తక్షణ ఆర్థిక సాయంతో పాటు నిత్యవసరాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలో ఏలినినో ప్రభావంతో ఏర్పడిన కరువును ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం కరువు మండలాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి రైతులు రుణాలకు రీ షెడ్యూల్ చేసి మాఫీ చేయాలని నిత్యవసరాల ధరలను తగ్గించి రేషన్ ద్వారా నిత్యవసరాలు అందించాలని సిపిఐ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజన పల్లి రామలింగం నియోజకవర్గ మహిళా సమైక్య నాయకురాలు దుర్గమ్మ, శాంత, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు డి లింగ నాయక్, సీనియర్ కామ్రేడ్స్ తిరుపతయ్య, జమ్ముల కోటయ్య రాములు తదితరులు ఉన్నారు.

ఇంటి బిల్డింగ్ రెండవ అంతస్తు పై నుంచి కిందపడి వివాహిత మృతి

కరీంనగర్ జిల్లా నవంబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ జిల్లాలోని విద్యానగర్ కు చెందిన శైలజ రెండవ అంతస్తు పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడిన వివాహిత ఆసుపత్రిలో మృతి చెందింది వివరాల ప్రకారం విద్యానగర్లో తండ్రి ఇంటి వద్ద భర్తతో ఉంటున్న శైలజ ఉదయం రెండవ అంతస్తు లో తమ బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు కింద పడింది అటు పిమ్మట ఉటావుటినా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూ సింది మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సృజన్ రెడ్డి తెలిపారు.

వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలికి ఆమనగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి నవంబర్ 10 తెలంగాణ పత్రిక

వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పాతావత్ దేవి మణిపాల్ కుమార్తె ప్రియ మణి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద కుటుంబాలకు తమ వంతుగా సాయం అందించడం సామాజిక బాధ్యత అని, ప్రియమణి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్రి తార్ సింగ్ రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, రమేష్ యాదవ్, బీఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ నేనావత్ తార్ సింగ్, ఉప సర్పంచ్ ఆర్. నరేష్, వార్డు సభ్యుడు పాత్లావత్ కృష్ణ, మెండే, శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ ఎస్(LRS) ధరఖాస్తుదారులకు 25% శాతం రాయితీ కలెక్టర్ చిత్రామిశ్రా

కరీంనగర్ జిల్లా నవంబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్లో ఎల్ఆర్ఎస్ 2020 కింద దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం 25% రాయితీ కల్పించిందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు అర్హులైన వారు ఈనెల 30లోగా మిగిలిన ఫీజులు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు జిల్లాలో మొత్తం 71 454 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు 11,514 దరఖాస్తులు ఆమోదం పొందాయని వెల్లడించారు జిల్లాలోని అన్ని గ్రామాల వారీగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి ఫీజుల చెల్లింపును తక్షణమే అధికారులు వేగవంతం చేయాలని అన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి

-శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి నవంబర్ 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డికి జైపాల్ యాదవ్ కి కేటీఆర్ సూచించారు కార్యక్రమంలో కల్వకుర్తి మండలం దీ=నా పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,నాయకులు సుభాష్, బుచ్చిబాబు,బుజ్జి, శేఖర్,పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంబించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 10:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణము డాక్టర్స్ కాలని నందు నూతన సంజీవని మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి మంగళవారం ప్రారంబోత్సవం చేయడం జరిగింది. ముఖ్య అతిదిగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.. అనంతరం డాక్టర్. అడోతు సింధు ని అభినందించి మిర్యాలగూడ టౌన్ మరియు పరిసర ప్రాంత0 నుంచి వస్తారని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని చికిత్సను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించలనే లక్ష్యంతో సంజీవని హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగింది హాస్పటల్ నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమములో ఎస్టి సెల్ పట్టణ అధ్యక్షులు అడోతు సక్రాం నాయక్, 47వ వార్డు ఇంచార్జ్ అలీం, బిఆర్ఎస్వి ఎండి.షోయబ్, కోలా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు అదనపు కలెక్టర్



కరీంనగర్ జిల్లా నవంబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజా నిర్మాణంలో భాగస్వాములు కావాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు శ్రీ రాజరాజేశ్వర ూ== డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత్ భారత్ యువ పార్లమెంటు పోటీలను ఆమె ప్రారంభించారు ఈ కార్యక్రమంలో 165 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయను న్నారని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు.

ప్రజల సొమ్మును కాజేస్తున్న జిల్లా అధికారులు

(తెలంగాణ పత్రిక)10/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

ఇది ప్రజా పాలన కాదు లంచాల పాలన రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న జిల్లా రవాణా అధికారులు పంట పొలాలకు ట్యాంకర్లతో నీళ్లు తెచ్చుకొని పంటలు పండించుకుంటున్న రైతుల దగ్గర డబ్బులు వసూలు చేసిన రవాణా అధికారుల పైన తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలంలోని తుపత్రాల గ్రామంలో రైతులు పంట పొలాలు ఎండిపోతుంటే ఆ పంట పొలాలకు ట్యాంకర్లు పెట్టి పంట పొలానికి నీళ్లు పోసుకుంటూ ఉన్న రైతుల దగ్గర నిన్న సాయంత్రం డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్ (ఆర్టీవో) వచ్చి వాళ్ళని పట్టుకొని మీరు అక్రమంగా ట్యాంకర్లు పెట్టి నీళ్లు కొట్టడం బంద్ చేయాలని లేకుంటే 1.50 లక్ష రూపాయలు పోలీస్ స్టేషన్ లో కట్టాల్సి వస్తుందని రైతులను బెదిరించి వాళ్ళ దగ్గర ఒక్కొక్క రైతు దగ్గర 5000 రూపాయలు



తీసుకొని పోవడం ఇది దుర్మార్గం... మాణిక్యం అనే రైతు దగ్గర 5000 మహేందర్ గౌడ్ అనే రైతు దగ్గర 5000 వసూలు చేసుకుని పోయినటువంటి జిల్లా రవాణా అధికారుల పైన కఠినమైన చర్యలు తీసుకొని శాశ్వతంగా తొలగించాలి. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో రైతులనుండి పంట పొలాలకు నీళ్లు ట్యాంకర్ల ద్వారా కొట్టుకుంటూఉంటే కూడా లంచాలు తీసుకోని పోవడం రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనం. ప్రజాపాలన అంటే రైతుల దగ్గర లంచాలు వసూలు చేయడమేనా..? సార్ మీ కాళ్లు ఏళ్ళు మొక్కుతం మా దగ్గర పైసలు లేవు మేము రైతులమని బ్రతిమిలాడిన కూడా కనికరం లేకుండా డబ్బులు ఇవ్వాల్సిందని డిమాండ్ చేసి ఒక్కొక్కరి దగ్గర 5000 తీసుకొని పోవడం ఈ ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కింది.

రైతులకు నీళ్లు ఇవ్వడానికి చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి సర్కార్..

తక్షణమే రైతుల నుంచి డబ్బులు వసూలు చేసిన అధికారుల పైన కఠినమైన చర్యలు తీసుకొని శాశ్వతంగా తొలగించాలని జిల్లా కలెక్టర్ గారిని రేవంత్ రెడ్డి సర్కార్ ను డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతులు మాణిక్యం, మహేందర్ గౌడ్ , బాలు రాజు, చిన్న పెద్దయ్య, హుస్సేని, సుజాత, ఈరన్న, భగవాన్ దాస్, ధర్మన్న, రాయుడు, భాస్కర్, రామాంజనేయులు, శేఖర్, రాజు, వడ్డె నాగయ్య తదితరులు పాల్గొన్నారు

గోదావరి పుష్కరాలు--2027 ఏర్పాట్లకు పక్కా ప్రణాళిక రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

-క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన శాశ్వత తాత్కాలిక మౌలిక సదుపాయాలను గుర్తించాలి

-అన్ని శాఖలు మూడు రోజుల్లోగా నిర్ణీత నమూనాలో పనుల అంచనా ప్రతిపాదనలు సమర్పించాలి

-గోదావరి పుష్కరాల వివిధ శాఖల పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):

గోదావరి పుష్కరాలు --2027 ను దృష్టిలో ఉంచుకొని ధర్మపురి ఇతర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్ల కోసం పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీక్షిత జిల్లా కలెక్టరేట్‌లో ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ హైదరాబాద్ వారు రూపొందించిన ప్రాథమిక ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ పుష్కరాలకు ఇంకా ఆరు నెలల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన పనుల పై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏజెన్సీ రూపొందించిన ప్రాథమిక ప్రణాళికను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులు చేర్పులు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి పుష్కరాల సమయంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించాలని ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతిపాదించిన అంశాలతో పాటు అదనంగా అవసరమైన సదుపాయాలు పనులను కూడా ప్రతిపాదించాలని తెలిపారు. గోదావరి పుష్కరాలు జరిగే ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండ పూర్తిస్థాయి ప్రణాళిక ఖచ్చితమైన అంచనాలు సిద్ధం



చేయాలని సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన పనుల ఎస్టిమేషన్లను మూడు రోజుల్లోగా నిర్ణీత నమూనా ఫారంలో సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి పంపే ప్రతిపాదనలు అంచనాలు కచ్చితంగా ఉండాలని ఏదైనా అవసరమైన పనికి నిధుల ప్రతిపాదనలో లోపం జరిగితే పుష్కరాల నిర్వహణ మొత్తం ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి ధర్మపురి గోదావరి తీరంలో స్నాన ఘాట్లు తాత్కాలిక మరుగుదొడ్లు స్నానపు గదులు దుస్తులు మార్చుకునే గదులు మంచినీటి ట్యాపులు పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో గుర్తించాలని సూచించారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా తాత్కాలిక పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి అక్కడి నుంచి స్నాన ఘాట్లు ఆలయానికి చేరుకునేందుకు షటిల్ బస్సుల నిర్వహణపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. వాహనాల రాకపోకలు పార్కింగ్ బస్సుల రాకపోకలు భక్తుల నడక మార్గాలు పరస్పరం ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

1,331.84 హెక్టార్లలో 9 జోన్లు 20 సెక్టార్లుగా (వివిధ శాఖల) ప్రణాళిక:

ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ రూపొందించిన లే అవుట్ ప్రణాళిక ప్రకారం ధర్మపురిలో మొత్తం 1,331.84 హెక్టార్ల పరిధిలో పుష్కరాల ఏర్పాట్లను ప్రతిపాదించారు. ఇందులో 9 కార్యాచరణ జోన్లు 20 సెక్టార్లుగా విభజించి వివిధ శాఖలకు బాధ్యతలు కేటాయించేలా ప్రణాళిక రూపొందించారు. వసతి బస్సులు బస్‌స్టాండ్ అత్యవసర సేవలు ఘాట్లు మాస్టర్ కంట్రోల్ రూమ్ భక్తుల నడక మార్గాలు ఆలయం వీఐపీ వీవీఐపీ ఏర్పాట్ల కోసం ప్రత్యేక



జోన్లను ప్రతిపాదించారు. తాత్కాలిక ఏర్పాట్లలో భాగంగా సుమారు 161 హెక్టార్లలో పార్కింగ్, 33 హెక్టార్లలో టెంట్ సిటీ 10 హెక్టార్లలో హోల్డింగ్ ప్రాంతాలు 4 హెక్టార్లలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణాలు 2.5 హెక్టార్లలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా ప్రతిపాదించారు. ధర్మపురిలో సుమారు 800 మీటర్ల మేర గోదావరి ఘాట్ల అభివృద్ధి దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు కేశఖండన కేంద్రాలు ఘాట్ల సుందరీకరణ, బ్రహ్మ పుష్కర కుండ అభివృద్ధి జీవవైవిధ్య పార్కు చెరువుల పునరుజ్జీవనం ప్రధాన కూడళ్ల అభివృద్ధి రహదారుల విస్తరణ మార్కెట్ వీధుల అభివృద్ధి బస్టాండ్ ఆధునీకరణ ఆలయ పరిసరాల్లో భక్తులకు అనుకూలమైన వసతుల కల్పన వంటి ప్రతిపాదనలను ఏజెన్సీ వివరించింది. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. వాహనాల రాకపోకలు ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ప్రాంతాల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షించేందుకు అవసరమైన ప్రాంతాల్లో నీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కీలక కూడళ్లు ఘాట్లు ఆలయ పరిసరాల్లో పోలీసు సిబ్బందిని నియమించడం అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసునాంబ ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతినిధులు వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పాగుంట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలో పాల్గొన్న





-ఎంపీ డీకే అరుణమ్మ

(తెలంగాణ పత్రిక)10/11/26

జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాగుంట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మ , బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే .స్నిగ్ధ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ డీకే.అరుణమ్మ గారికి, డీకే.స్నిగ్ధ రెడ్డి గారికి ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా నాయకులు కెటి దొడ్డి మండల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాలకు ఆర్థిక సాయం ప్రకటించి పేదలకు నిత్యవసర సరుకులను రేషన్ ద్వారా అందించాలి

-ఏలి నీ నో ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి... సిపిఐ డిమాండ్.

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 10:(తెలంగాణ పత్రిక):-



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెల్ నీ నో ప్రభావంతో వర్షాలు లేక బోర్లు బావులు క్రింద వేసిన వరి పొలాలు ఎండిపోవటం వలన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా మండల రెవెన్యూ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. వర్షం లేక బోర్ల కింద బావుల కింద పెట్టినటువంటి వరి నాట్లు 75% రైతులు నష్టపోయినారని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించాలని వర్షాధారం మీద ఆధారపడినటువంటి పత్తి మిర్చి ఎండిపోవటం వలన రైతులు పూర్తిగా నష్టపోయినారని అదేవిధంగా కరువు మండలాలుగా ప్రకటించినటువంటి మండలాలకు భేషర్టుగా వారికి ఆర్థిక సాయం అందించాలని పత్తి మిర్చి ఎండిపోయిన రైతులకు 50 వేల రూపాయల నష్టపరిహారం వరి ఎండిపోయిన రైతులకు 30 వేల నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తూ ఉన్నది. ఈ సంవత్సరం వర్షాలు లేక చాలామంది రైతులు సాగు చేయలేదు సాగు చేయని రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు పూర్తిస్థాయిలో వడ్డీ తీసివేసి తిరిగి అదే రైతులకు రీ షెడ్యూల్ చేయాలని సిపిఐ పార్టీ అభిప్రాయపడుతున్నది వెల్ ని నో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కరువు విలయతాండం చేస్తున్నది కాబట్టి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు ఉచితంగా అందించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందని వారు అన్నారు వారం రోజుల క్రితం వచ్చినటువంటి పిడుగులతో కూడిన గాలి వాన వలన బోర్ల కింద బావుల కింద వేసిన కొద్దిపాటి పంటలు ఆ వర్షంతో నేలమట్టం కావడం జరిగిందని వాటిని కూడా ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వారన్నారు ఈ యొక్క ధర్నా కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏ రామలింగం పి ఉదయ్ కుమార్ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి డి లింగ నాయక్ మహిళా సమాఖ్య నాయకురాలు డి దుర్గమ్మ డి శాంతి ఈ ప్రమీల జమ్ముల కోటయ్య ఎస్కే రహీం మర్రి తిరుపతయ్య కట్ట యుద్దయ్య గువ్వల మట్టయ్య ఎస్ రాములు నరేష్ పి లక్ష్మయ్య సైదులు లక్ష్మమ్మ కోటేష్ సిహెచ్ రాములు, భిక్షశీ, స్వామి గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో కరువు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పశు సంపద సంరక్షణకు కలెక్టర్ అంకిత్ ప్రత్యేక కార్యాచరణ

-పశుగ్రాస సాగుకు రైతులకు వందశాతం ప్రభుత్వ ఆర్థిక సహాయం.

-పశువులు, గొర్రెలు, మేకలకు తాగునీటి కొరత లేకుండా నీటి తొట్ల నిర్మాణానికి అవకాశం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 10





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వర్షాభావ, కరువు పరిస్థితులను ముందుగానే అంచనా వేస్తూ పశుసంపద సంరక్షణకు జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు. కరువు పరిస్థితుల్లో పశువులకు పచ్చిమేత, తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు పశుపోషణపై ఆధారపడిన రైతులకు ఆర్థిక భారం తగ్గించేలా ప్రభుత్వం అందిస్తున్న వి బిజీ రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పశుసంపదను కాపాడటం ద్వారా రైతుల జీవనోపాధికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు . ఈ పథకం కింద ఇంటెన్సివ్ ఫోడర్ డెవలప్‌మెంట్ (ఐఎఫ్డి) కార్యక్రమం ద్వారా రైతుల వ్యక్తిగత వ్యవసాయ భూముల్లో, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో పశుగ్రాసం సాగు చేసేందుకు ప్రభుత్వం పూర్తి ఆర్థిక సహాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగతంగా పశుగ్రాసం సాగు చేసుకోవాలనుకునే రైతులకు ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉండాలని, సాగు భూమికి బోరు, కాలువ, చెరువు లేదా ఇతర మార్గాల ద్వారా నీటి సౌకర్యం అందుబాటులో ఉండాలని, పశుగ్రాసం సాగు చేయడానికి ఆసక్తి కలిగి ఉండాలని సూచించారు. పశుగ్రాస సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సామగ్రి, కూలీ ఖర్చులతో సహా మొత్తం వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఒక ఎకరంలో పశుగ్రాసం సాగు చేసేందుకు రూ.18,882 అంచనా వ్యయంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ పథకం కింద ఎర్రచెంగల్, నక్కతోక గడ్డి, నీడ గడ్డి, ఉప్పు గడ్డి, ఈటె గడ్డి వంటి పశుగ్రాస పంటలను సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ భూముల్లోనే పచ్చిమేతను అందుబాటులో ఉంచుకోవడం ద్వారా బయట నుంచి మేత కొనుగోలు చేసే ఖర్చు తగ్గడంతో పాటు పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి మెరుగుపడి పశుపోషణ ద్వారా ఆదాయం పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా ఎల్ నినో కరువు పరిస్థితుల్లో పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామీణ ప్రాంతాల్లో వి బి–జి రాంజీ పథకం కింద నీటి తొట్ల నిర్మాణానికి అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పశువులు నీరు తాగేందుకు 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల వెడల్పు, 0.6 మీటర్ల ఎత్తుతో నీటి తొట్ల నిర్మాణానికి రూ.34,707 అంచనా వ్యయాన్ని నిర్ణయించినట్లు తెలిపారు . అలాగే గొర్రెలు, మేకలకు నీటి సౌకర్యం కల్పించేందుకు 10 మీటర్ల పొడవు, 2 మీటర్ల వెడల్పు, 0.3 మీటర్ల ఎత్తుతో నీటి తొట్ల నిర్మాణానికి రూ.43,000 అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశుసంపదకు అవసరమైన పచ్చిమేత, తాగునీటి సౌకర్యాలను ముందుగానే కల్పించుకోవడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ సూచించారు. నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో పశుగ్రాస సాగుకు అనువైన భూములను, నీటి తొట్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను గుర్తించి ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులు, పశుపోషకులు ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకొని పశుసంపదను సంరక్షించుకోవాలని కోరారు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తుల సమర్పణ కోసం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాలు లేదా గ్రామపంచాయతీ కార్యాలయాలను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు ముందుకు వెళ్లాలి







-వరి సాగు చేయవద్దు

-ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పు ధాన్యాలు వేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు నగర్ లోకేతు బచావో అభియాన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరు

-పలువురు ఉత్తమ రైతులకు సన్మానం

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 10

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు వైపు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు నగర్ లో కేతు బచావో అభియాన్ ఎల్ నినో ప్రభావం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల ఆయిల్ పామ్ మొక్కలు నాటిన పలువురు రైతులను సన్మానించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..

సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరి సాగు చేయవద్దని సూచించారు. వరి సాగు చేస్తే నీరు భారీగా అవసరమని వెల్లడించారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పొడి ఎండ వాతావరణంతో రాను రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వివరించారు. గంభీరావుపేట మండలంలో గత ఏడాది భూగర్భ జలాలు 5.96 మీటర్ల లోతులో ఉండేవని, ఈ ఏడాది 8.39 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయని తెలిపారు. దీంతో గత నెలలో విద్యుత్ వినియోగం 25 శాతం పెరిగిందని వెల్లడించారు. రైతులు మంచి ఆదాయం వచ్చే.. నీటిని తక్కువగా వినియోగించే పంటలు సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ లో మొదటి మూడు ఏండ్లు అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్, మొక్కలు ఇస్తామని తెలిపారు. వీటి సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు వాడి నీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ కు టన్ను ధర ప్రస్తుతం 22 వేల 658 ఉందని వెల్లడించారు. అలాగే జిల్లాకు దగ్గర్లోనే సిద్దిపేటలో జిల్లాలో ఆయిల్ ప్లాన్ ఫ్యాక్టరీ ఉందని వివరించారు. ఆయిల్ ఫామ్ ఉత్పత్తులు సేకరించే కేంద్రం మండలంలోనే ఉందని గుర్తు చేశారు. జిల్లాలో గత సీజన్లో అవగాహన సదస్సులు, కార్యక్రమాలతో 40 వేల ఎకరాల వరకు వరి సాగు తగ్గిందని, 700కు పైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులోకి వచ్చిందని తెలిపారు. పంటల మార్పిడితో నేలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇల్లు, వ్యవసాయ క్షేత్రాల వద్ద నీటి, విద్యుత్ వృథాను అరికట్టాలని పిలుపు నిచ్చారు.

తెలంగాణ జలసిరి పనులు

వీబీజీరామ్ జీ కింద జిల్లాలో తెలంగాణ జలసిరి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పామ్ పాండ్ లు నిర్మించుకోవాలని పేర్కొన్నారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, పంటల సాగుకు ఉపయోగపడతాయని తెలిపారు. కొందరు రైతులు వాటిలో చేపలు పెంచుతూ ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత సూపర్ ఎల్ నినో ప్రభావంతో రైతులు నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సింగల్ విండో చైర్మన్ వేశాల వెంకటి సర్పంచ్ పిట్ల బాబు తదితరులు పాల్గొన్నారు

ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు భాగవత సప్తాహం ఇస్కాన్ టెంపుల్ లో జరుగును కన్న కృష్ణ



కరీంనగర్ జిల్లా నవంబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్లోని ఎన్టీఆర్ విగ్రహం నుండి ఉజ్వల పార్కు రోడ్డులోని ఇస్కాన్ ఆలయంలో నవంబర్ 11 నుండి 17వ తేదీ వరకు కరీంనగర్ పట్టణంలోని రాధాకృష్ణ ఆలయంలో ఏడు రోజులపాటు శ్రీమద్ భాగవత కథామృతం ప్రవచనాలు గత నాలుగు సంవత్సరంలో నుండి నిర్వహించనున్నారు సాయంత్రం 6 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమాల్లో గోవర్ధన పూజ గోపాష్టమి గోమాత పూజ భజనలు సంకీర్తనలు మహా ప్రసాద వితరణ ఉంటాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇస్కానాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కన్న కృష్ణ కోరారు ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వేధింపులపై అప్రమత్తంగా ఉండాలి

-బాలికలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

-విద్యార్థినుల రక్షణే లక్ష్యం ఆపదలో 100, 112కు ఫోన్ చేయాలి

-మహిళలు, విద్యార్థినుల భద్రతపై షీ టీం అవగాహన కార్యక్రమం



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహిళలు, బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని తొర్రూరు సబ్ డివిజన్ షీ టీం సభ్యులు స్వాతి, కుమారస్వామి సూచించారు. మహిళల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్టాండ్లు, కళాశాలలు, షాపింగ్ మాల్స్, రద్దీగా ఉండే రహదారులు, కూడళ్ల వద్ద మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇతర వేధింపుల గురించి వివరించారు. మంచి స్పర్శకు, చెడు స్పర్శకు మధ్య ఉన్న తేడాలను విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేయాలని, అలాగే టీ సేఫ్ యాప్ ద్వారా షీ టీంకు ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు సరిత, సునీత, ప్రవీణ్‌కుమార్, శిరీష, సతీష్, ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ఝాన్సీతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

డంపింగ్ యార్డ్ సమస్య మూడు పార్టీల పాపమే టిఆర్ఎస్ పార్టీ



కరీంనగర్ జిల్లా నవంబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ సమస్యకు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే బాధ్యత వహించాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్న శాశ్వత పరిష్కారం చూపలేదని విమర్శించారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రజలకు ఇప్పటికైనా స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బలం

GENERAL NEWS

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఏఐఎస్టియు న్యూ మద్దతు ప్రకటించడం జరిగింది



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 10

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చేస్తున్నటువంటి నిరసనల దీక్షకు ఏఐఎఫ్టియున్యూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారి యొక్క 29వ రోజు నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించినటువంటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ భారతదేశంలో మరియు కొట్లాడి తెగించి తెచ్చుకున్న స్వరాష్ట్రం తెలంగాణలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానం ఉండకూడదని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని దేశంలో రాష్ట్రంలో సమాన పనికి సమాన వేతనం ఉండాలని రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే స్కీం లన్ని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య మధ్య దళారీ వ్యవస్థ అయిన ఏజెన్సీలను రద్దు చేయాలని వెంటనే సమ్మె చేస్తున్న వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వారితో కలిసి వారితో పాటు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రభుత్వంతో పోరాటం చేస్తామని హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టి యు యూనియన్ నాయకులు కామ్రేడ్ కొండ శ్యామ్ ఇతరులు పాల్గొని ఉన్నారు.

మృతి చెందిన రమేష్ కు ఇన్సూరెన్స్ అందజేత : పొదుపు సంఘం



కరీంనగర్ జిల్లా నవంబర్ 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్లోని 8వ డివిజన్ అలుగునూర్ లో శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం సభ్యుడైన దాసం రమేష్ ఇటీవల అనారోగ్యం చేత మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు అందజేశారు. బకాయిలు పోను మిగతా రూ 33,835/- నామిని భార్య దాసం సుమలత,తల్లి దాసం లక్ష్మిలకు సంఘం అధ్యక్షులు జూప దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ సంఘం అధ్యక్షులు వావిలాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు అగునూరి నరేష్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు చల్ల శ్రీనివాస్,చిందం చంద్రయ్య, గుడిపాటి లక్ష్మారెడ్డి,గంజి సంజీవ్, చిందం మల్లేశం చౌదరి పరుశరాములు,సిల్ల పర్సయ్య,తమ్మనవేని ఓదెలు,గోపు తిరుపతిరెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, అకౌంటెంట్ హనుమండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ చేతుల మీదుగా భాస్కర్ రావుకు ఘన సన్మానం జన్మదిన వేడుకలో సందడి



కల్వకుర్తి నవంబర్ 10 తెలంగాణ పత్రిక

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వెల్దండ మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భాస్కరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేటీఆర్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేసే బీఆర్ఎస్ పార్టీ నాయకులలో భాస్కరరావు ఒకరని కొనియాడారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని, ప్రజాక్షేత్రంలో ప్రజాసేవలో మరింత ముందుకు పోతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 15 నలగొండలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొల్లం అశోక్....

పాలకుర్తి తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి

పున్నం సారయ్య



నవంబర్ 15న అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో అఖిలభారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా, మండల రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి అధ్యక్షతన మహాసభల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా అశోక్ పాల్గొని మాట్లాడుతూ, భారతదేశ వ్యవసాయ రంగం తీవ్ర ఆర్థిక సంక్షేమంలో ఉందని రైతులకి గిట్టుబాటు ధర లేదు, దేశంలో రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పురుగు మందులు ఆకాశాన్ని అంటాయని, ఎరువుల బస్తాలు గత సంవత్సరం కన్నా ఇప్పుడు ఒక బస్తాకు 550 నుంచి 600 రూపాయలు కేంద్ర ప్రభుత్వం రైతు మెడ మీద వేసిందని తెలియజేశారు, భారతదేశంలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారూ. ఈ విద్యుత్ చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల కింద, దేశంలోని అనేక ప్రాంతాల నుంచి రైతులు ూ×ఖూ అధ్యక్షతన 13 నెలల రైతు ఉద్యమం చేపట్టి దాదాపు 75 మంది రైతులు చనిపోయిన ఉద్యమాన్ని ఆపకుండా నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రైతుల మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని వివరించారు, తక్షణమే కపాస్ కిసాన్ యాప్ ని రద్దు చేయాలని రైతులకు రైతులకు అందుబాటులో యూరియా ఉండే విధంగా చేయాలని వారు కోరారు.అదేవిధంగా రైతుల సాగుకు తాగునీరు అందించి, నిరంతరాయంగా 24 గంటలు కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుబంధును విడుదల చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. పై డిమాండ్లన్నీటిని నలగొండ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభలలో చర్చించడానికి నలగొండ జిల్లా కేంద్రం వేదిక కానుంది. మొదటిరోజు నవంబర్ 15న నలగొండ జిల్లా కేంద్రంలో చీన కాలేజ్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభను లక్షలాదిగా రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్ , రైతు సంఘం సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి, గడల సాయిలు మారుపెల్లి నాగన్న శ్రీను, దర్గయ్య, బొల్లం మమత షమీనా, భాగ్య ,యాకమ్మ, శ్రీరంగం రాధ, గాలి ముట్టి శోభ, సౌజన్య, ఐలమ్మ చేన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మూడు ప్రాంతాల్లో ఘనంగా సదర్ సమ్మేళనాలు.. పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్







హైదరాబాద్, నవంబర్ 10 (జూబ్లీహిల్స్, తెలంగాణ పత్రిక):

హైదరాబాద్‌లోని హైదర్‌షాకోట్ (లంగర్‌హౌస్), ఆసిఫ్‌నగర్‌లోని సీతారాంబాగ్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో యాదవ సోదరులు నిర్వహించిన సదర్ సమ్మేళన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొని యాదవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మొదట హైదర్‌షాకోట్, లంగర్‌హౌస్‌లో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ పండుగకు రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇవ్వడాన్ని అభినందించారు. యాదవ సోదరులంతా ఐకమత్యం, సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని, పిల్లలకు ఉన్నత విద్య అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆసిఫ్‌నగర్‌లోని సీతారాంబాగ్‌లో జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొని యాదవ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. యువత విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని సూచించారు. అలాగే ఖైరతాబాద్‌లో నవయుగ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో యాదవ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లు 21వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి

-కామారెడ్డి జిల్లా అదన కలెక్టర్ విక్టర్

కామారెడ్డి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారికి తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి. విక్టర్ మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ గైర్హాజరు కావడం, నివాసం మారడం తదితర కారణాలతో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ఓటర్లు తమ పేర్లను తుది ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడానికి సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్ఓలు), ఎన్నికల నమోదు అధికారులను (ఈఆర్ఓలు) సంప్రదించి నిర్దేశించిన విధానంలో ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ నెల 21 లోపు దరఖాస్తులను సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్ల నమోదును నిర్ధారించుకోవాలని అదనపు జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ పామ్ రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి

-ఆయిల్ పామ్ సాగులో నీటి యాజమాన్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

-జిల్లా ఉద్యాన శాఖ అధికారి జ్యోతి

కామారెడ్డి ,నవంబర్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లామద్నూర్ మండలం చిన్న ఎక్లారా గ్రామంలో ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, పంట యాజమాన్య మెళుకువలు, ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గడం, నీటి లభ్యతలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల సాగులో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ తోటల్లో నీటి యాజమాన్యానికి ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల్లో బిందు సేద్యం ద్వారా అవసరమైన మేరకు నీటిని అందించాలని, మొక్కల చుట్టూ తేమ నిల్వ ఉండేందుకు మల్చింగ్ చేపట్టాలని, కలుపు మొక్కలను నియంత్రించాలని సూచించారు. ఎండ తీవ్రత నుంచి మొక్కలను రక్షించడంతో పాటు, సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులు వినియోగించాలని, మొక్కల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని వివరించారు. మొక్కల పెరుగుదల, పూత, కాయల అభివృద్ధి, గెలల దిగుబడి పెంపునకు అనుసరించాల్సిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు అర్హులైన రైతులకు మొక్కల సరఫరా, బిందు సేద్యం పరికరాలపై రాయితీలు, పంట నిర్వహణకు ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ తోటల నిర్వహణకు ఒక ఎకరానికి సంవత్సరానికి రూ. 4, 200 చొప్పున నిర్వహణ రాయితీ అందిస్తున్నట్లు వివరించారు. రైతులు ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ జగదీష్ చంద్రబాబు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగులో రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని, ఉద్యాన శాఖ మరియు కంపెనీ అధికారులు అందించే సాంకేతిక సూచనలను అనుసరించాలని తెలిపారు. నాణ్యమైన దిగుబడి సాధించాలంటే సరైన సమయంలో తోటల నిర్వహణ చేపట్టడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉద్యాన శాఖ అధికారులు, మద్నూర్ మండల వ్యవసాయ అధికారి, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సిబ్బంది, ఉద్యాన శాఖ సిబ్బంది మరియు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అధికారుల ఉన్నత స్థాయి సమావేశాలు







-2027 పండుగల తేదీల ఖరారుపై ప్రజాభవన్‌లో స్థానాచార్యులు, అర్చకుల భేటీ

-ప్రిన్సిపల్ సెక్రటరీ , కమిషనర్ , దేవాదాయ అడ్వైజర్ రాజరాజేశ్వర స్వామివారి ప్రసాదాలు అందజేత

-ఆలయ వీటీడీఏ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 10

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన పలు కీలక సమావేశాలు మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. హైదరాబాదులోని ప్రజాభవన్‌లో తెలంగాణలోని ప్రముఖ దేవాలయాల స్థానాచార్యులు, ముఖ్య అర్చకులతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే 2027 సంవత్సరానికి సంబంధించిన వివిధ పండుగల తేదీలను అధికారికంగా నిర్ణయించడంపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్య ఐఏఎస్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ హనుమంతు రావు ఐఏఎస్ , దేవాదాయ ధార్మిక అడ్వైజర్ శ్రీ గోవింద హరి వేములవాడ ఆలయ అర్చకులు, వేద పండితులు కలిసి స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం నూతన 2027 క్యాలెండర్‌ను అందజేశారు. వీటిడిఏ అధికారులతో అభివృద్ధి పనుల సమీక్ష అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో ఎల్. రమాదేవి , వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ వీటిడిఏ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ముఖ్య అర్చకులు, స్థానాచార్యులు, వేద పండితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు జారీ చేసినవారు: పెరిక శ్రీనివాస్, పిఆర్ఓ, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ.

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





ఇల్లంతకుంట నవంబర్ 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం చేయకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. రికార్డులు, రిజిస్టర్లు క్రమబద్ధంగా నిర్వహించాలని, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో రాత్రి గస్తీ ముమ్మరం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐలు ఉపేంద్ర చారి, లక్ష్మీ, సిబ్బంది ఉన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలులో నిర్లక్ష్యం వద్దు

-నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 10





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అధ్యక్షతన నెలవారీ నేర సమీక్ష సమావేశం మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టు సంబంధిత అంశాలపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ ఆదేశించారు. హత్య కేసులకు సంబంధించిన పెండింగ్ దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేసి, పటిష్టమైన ఆధారాలు సేకరించాలని సూచించారు. దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. స్టేషన్ వారీగా వారెంట్ల అమలును సమీక్షిస్తూ పెండింగ్ సంఖ్యను తగ్గించాలని సూచించారు. ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల ఆర్థిక మూలాలను గుర్తించి సమగ్ర ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టాలని, అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి చట్టపరంగా జప్తు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిఐటి ఎన్డిపిఎస్ కింద నిర్బంధ ప్రతిపాదనలు, పెండింగ్ అంశాలు, తాజా అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నేరస్తులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, గంజాయి వినియోగదారులను గుర్తించి వైద్యుల సూచనల మేరకు డి-అడిక్షన్ సెంటర్లకు తరలించాలని ఆదేశించారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ భరోసా కేంద్రం, షీ-టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళలపై నేరాలు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసులు, రౌడీ షీట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీసీటీవీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి డైల్-112 ఫిర్యాదులపై తక్షణ స్పందన అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహనతోనే మహమ్మారిని ఎదుర్కోవచ్చు

-డాక్టర్ హరిత లక్కరాజు

కామారెడ్డి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఇకనూరు మండలం జంగంపల్లి బేసిక్ బద్ద గలతెలంగాణ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్--6, సంయుక్త ఆధ్వర్యంలో ఇస్కాన్ మంగళవారం తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని సెమినార్ హాల్లో కిల్ ద క్యాన్సర్‌అనే అంశంపై వ్యక్తిత్వ వికాసం, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా దక్షిణ ప్రాంగణ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ హరిత లక్కరాజు హాజరయ్యారు. ప్రకృతికి దగ్గరగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ హరిత లక్కరాజు మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో వస్తున్న మార్పులు, ప్రకృతికి దూరం కావడం, ప్లాస్టిక్ వినియోగం, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వంటి అంశాలు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక లక్షణాలు, మానవ శరీరంలో కనిపించే అసాధారణ మార్పులను ముందుగానే గుర్తించడం, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. క్యాన్సర్‌ను భయంతో కాదు, అవగాహనతో ఎదుర్కొందాం -- ముందస్తు గుర్తింపే ప్రాణరక్షణకు తొలి అడుగు. ఎంఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా మాట్లాడుతూ, క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోందని, భారతదేశంలో కూడా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా, నడక వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని, మత్తు పదార్థాలు, పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు.

మహిళల్లో క్యాన్సర్‌పై ప్రత్యేక అవగాహన అవసరం

డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ ప్రతిజ్ఞ మాట్లాడుతూ మహిళల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు ఇతర క్యాన్సర్లపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. శరీరంలో అసాధారణ గడ్డలు, కణతులు లేదా ఇతర మార్పులు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలనిసూచించారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గీతాం జలి, అమ్మ వంటి సినిమాలు కూడా కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.



నలుగురు విద్యార్థులు తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక

ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి. సునీత పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను ఎంపిక చేసి, తెలంగాణ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న తదుపరి స్థాయి పోటీలకు పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఎక్యాన్సర్‌ను భయంతో కాదు, అవగాహనతో ఎదుర్కొందాం -- ముందస్తు గుర్తింపే ప్రాణరక్షణకు తొలి అడుగు.అని ఈ సందర్భంగా అందరూ నినదించారు.

ఆపదలో రక్తదానం చేసి ప్రాణం నిలిపిన సింగిడి ప్రతినిధి రవీందర్!

-మానవత్వం చాటుకున్న జర్నలిస్టు

కామారెడ్డి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తికి అత్యవసరంగా రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో స్పందించిన సింగిడి పత్రిక కామారెడ్డి ప్రతినిధి రవీందర్ మానవత్వాన్ని చాటుకున్నారు. బాధి తుడికి రక్తం అత్యవసరమని వైద్యుల ద్వారా సమాచారం అందడంతో వెంటనే స్పందించిన రవీందర్ ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందడంతో బాధితుడికి చికిత్స అందించేందుకు వైద్యులకు సహకారం లభించింది.తమ కుటుంబ సభ్యుడు ప్రమాదంలో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో సమయానికి రక్తం అందించి ఆదుకున్న రవీందర్‌కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా ఆయనకు సమయానికి రక్తం అందించి ప్రాణాలు కాపాడేందుకు సహకరించారని వారు ఆనందం వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా విలేకరుల బృందం సింగిడి పత్రిక కరస్పాండెంట్ రవీందర్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపింది.వృత్తి ఏదైనాఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం రక్తదానం మహాదానం అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా రవీందర్ చేసిన ఈ సేవ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

భూంపల్లి లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



కామారెడ్డి, నవంబర్ 10 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్రపటానికి స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు కలిసి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సూపరిపాలనలో దూసుకుపోతుందని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని తెలిపారు గ్రామపంచాయతీ భవనాలకు మహిళా భవనాలకు. హాస్పిటల్ భవనాలకు పాఠశాల భవనాలకు కేంద్ర ప్రభుత్వం 6. 69 కోట్ల నిధులు విడుదల చేసినందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు బిజెపి బూత్ అధ్యక్షులు గడిల కిషన్ రావు. వడ్ల రాజేందర్ వడ్ల నర్సింలు. శక్తి కేంద్రం ఇంచార్జ్ తిపిరిశెట్టి భాస్కర్. పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసి పనులు ప్రారంభించిన సర్పంచ్ నరసయ్య మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్



కామారెడ్డి ,నవంబర్ 10 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో 44 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కు మంగళవారం మంజూరు పత్రాలు ఎంపీడీవో మధురిమ ఆధ్వర్యంలో సర్పంచ్ ఐరేని నరసయ్య పంచాయతీ కార్యదర్శి యాదగిరి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ అందజేశారు. గ్రామంలో గజం లక్ష్మి, బండారి బాలమని ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీతారాం మధు నర్సింలు రాజేందర్ ఏ ఈ లహరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినె

ధాన్యం క్వింటాల్‌కు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేయాలి

-రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 10:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గంలో ధాన్యం ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో వెంటనే స్పందించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం క్వింటాల్‌కు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ హెచ్చరించారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, రైతులు ఆర్థికంగా నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మిర్యాలగూడ నియోజకవర్గం లోని ప్రతి రైస్ మిల్లులో ధాన్యం క్వింటాల్‌కు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత బాగుంటే రూ.3,500 కంటే ఎక్కువ ధర కూడా చెల్లిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ధర కంటే తగ్గించి కొనుగోలు చేయబోమని రైతులకు హామీ ఇచ్చారు. రైతుల ఆందోళనను వెంటనే గుర్తించి, రైస్ మిల్లర్లతో చర్చించి రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చొరవపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫోటోల ఆధారంగా కరువు అంచనా వేయడం దుర్మార్గం : శ్రీనివాస్



కరీంనగర్ జిల్లా నవంబర్ పది (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటే కరీంనగర్ డిస్ట్రిక్ట్ లో కేవలం మూడు మండలాలకే కరువును పరిమితం చేయడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు ఎక్కడో కూర్చుని ఛాయాచిత్రాల ద్వారా అంచనా వేస్తూ కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం దుర్మార్గం అన్నారు చొప్పదండి రామడుగు తదితర ప్రాంతాల్లో నీళ్లు కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ ప్రోగ్రాంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్రెడ్డి మాట్లాడు తూ కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి జిల్లా ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ ప్రోగ్రాంలో వివిధ గ్రామాల మండలాల నుండి వచ్చిన పార్టీ నాయకులు మరియు ప్రజలు.

భూ వివాదంపై తహసీల్దార్‌కు రైతు వినతి

-తన భూమిని పరిరక్షించి న్యాయం చేయాలని విజ్ఞప్తి



పెద్దవంగర, నవంబర్ 10: (తెలంగాణ పత్రిక)

తన పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూమిపై కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించి న్యాయం చేయాలని పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన రైతు సంకెపల్లి రవీందర్‌రెడ్డి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.2023 నుంచి భూ వివాదం కొనసాగుతోందని, ఈ వారం నుంచి సమస్య మరింత తీవ్రరూపం దాల్చిందని రైతు తెలిపారు. తాము సాగు చేసుకుంటున్న భూమిని కొందరు ఇతరులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో పాటు తనపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే ఆర్డీవో, తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాలను పలుమార్లు ఆశ్రయించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. తన వద్ద ఉన్న భూ సంబంధిత పత్రాలను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను కోరారు.భూమిపై తన హక్కులను పరిరక్షిస్తూ, వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని తహసీల్దార్‌కు సమర్పించిన వినతిపత్రంలో రైతు విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

-కామారెడ్డి ఎమ్మెల్యే కు సమ్మె నోటీసు

కామారెడ్డి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40% బడ్జెట్ కేటాయించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించా లని ఆశ వర్కర్స్ యూనియన్ కామారెడ్డిజిల్లా గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు ఈ మేరకు ఎమ్మెల్యే రమణారెడ్డి కి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 27 వేల మంది ఆశా వర్కర్లు గత 20 ఏళ్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజారోగ్య రక్షణ కోసం అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. గర్భిణుల సంరక్షణ, ప్రసవాలు, సీజనల్ వ్యాధుల నివారణ, సర్వేలు, పల్స్ పోలియో, వ్యాక్సినేషన్ డ్యూటీలు మొదలుకొని కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేశారని గుర్తుచేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు వెట్టిచాకిరీ చేయిస్తున్నప్పటికీ, నేటికీ వీరికి ఫిక్స్డ్ వేతనం అమలు చేయడం లేదని, కేవలం ?9,700 నామమాత్రపు పారితోషికం మాత్రమే



ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా పారితోషికాలు పెంచకపోవడం, పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం ?18,000 నిర్ణయించాలి; ఉద్యోగ భద్రత కల్పించాలి. రెండో పీఆర్‌సీలో కనీస వేతనం ?30,000 నిర్ణయించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి డీఏ అమలు చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి. 50 లక్షల హెల్త్/యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి; మట్టి ఖర్చుల కింద ?50,000 చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ?5 లక్షలు ఏకమొత్తంగా చెల్లించి, చివరి పారితోషికంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలి. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పూర్తి చేసుకున్న ఆశా వర్కర్లకు పదోన్నతులు కల్పించాలి. ఆదివారాలు, పండుగ సెలవులతో పాటు ఏడాదికి 20 రోజుల క్యాజువల్ లీవులు, 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి ఈ సమస్యలను పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఆశా భర్త సీనియర్ జిల్లా అధ్యక్షురాలు ఇందిరా జిల్లా కార్యదర్శి రాజశ్రీ జిల్లా కోశాధికారి మమత ఉపాధ్యక్షులు ప్రమీల, లలిత, గంగమణి ,లతా, రమ,భాగ్య సుజాత, వనిత, మంజుల ,వరలక్ష్మి, లావణ్య, గీత, లక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

శివసాగర్ సాబ్లే వాహ్మేబీడీ కంపెనీ కార్మికుల కు నేలకు 26రోజులకుపని ఇవ్వాలనిబందు ఉన్న రోజుకు వేతనాలు చెల్లించాలి

-ఇన్ చార్జ్ డీసీఎల్కి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంగం వినతి

కామారెడ్డి ,నవంబర్ 10 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజామాబాదు, కామారెడ్డి, ఆదిలాబాదు, నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, తదితర జిల్లాలో పైన పేర్కొన్నా బీడీ కంపనీ లో పనిచేయు బీడీ కార్మికులకు,ప్యాకర్లకు,టేకేదార్ల కునేలకు26రోజుకు పని ఇవ్వకుండా కేవలం8,9రోజు పని ఇవ్వడం ద్వారా కంపనీ లో పనిచేయు కార్మికులు కుటుంబాలు, అర్ద, ఆకలితో పస్తులుఉంటున్నారుఅని ఈ రోజుఇన్ చార్జ్ నిజామాబాదు డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రావణి కి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ నుండి వినతిపత్రం అందజేశారు.

కంపెనీ జనరల్ మేనేజర్,ధర్మేంద్ర గాందీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,

ఈ కంపెనీ పనిచేయు, బీడీ కార్మికులకు,ప్యాకర్లకు,టేకేదార్ల కు గత అనేక నేలల నుండి, నేలకు26రోజుగా పని ఇవ్వకపోవడంతో గత వారం రోజుల నుండి ఆందోళన చేస్తున్నా కార్మికులకుతెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ మద్దతు ప్రకటించివారు బంద్ పెట్టి న రోజు కు పై యాజమాన్యం నుండి కార్మికుల కు వేతనాలు, ఇప్ప ఉంచాలని, నేలకు 26,రోజు లు చేతినిండా పని కల్పించాలని,26,రోజు లు,హాజరు, వేయాలని, అందరికీ ,పి,యప్,నెంబర్లు



ఇవ్వాలని, ప్రతి బ్రాంచ్ కి, 48,పి,యప్,నెంబర్లు,తగ్గకుండా ఇవ్వాలని, వెయ్యి, బీడీ లకు,నాణ్యమైన ఆకు,ఇవ్వాలని, డిమాండ్ చేశారు, లేనిచో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ ఆందోళన చేస్తామని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు,ప్రకటించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, జిల్లా కార్యదర్శి, స్తెయ్యద్, జిల్లా సహాయ కార్యదర్శి, వేణు,తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన కామారెడ్డి పోలీసులు

కామారెడ్డి , నవంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వరంగల్‌లో నిర్వహించిన తెలంగాణ 5వ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో జిల్లా పోలీసు సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తంగా ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకువచ్చారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించిన ఎస్పీ రాజేష్ చంద్ర వారిని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాడ్మింటన్‌లో భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. లక్ష్మి మహిళల 40 ప్లస్ సింగిల్స్ విభాగంలో స్వర్ణ



పతకం సాధించారు. డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎల్. బాబాగౌడ్, బి. లక్ష్మి 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఖోఖోలో బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన డి. బుజ్జి కాంస్య పతకం సాధించారు. హ్యాండ్‌బాల్‌లో డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎం. రేఖ, జి. శోభ, పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కె. ప్రియాంక, బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. సవితారాణి, పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఛ. వాసవి కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధులు నిర్వహిస్తూనే క్రీడల పట్ల ఆసక్తి, అంకితభావంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ క్రీడల్లోనూ ప్రతిభ చాటుకోవడం వారి పట్టుదలకు, కృషికి నిదర్శనమని ఎస్పీ అన్నారు.

భీమేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం ప్రారంభం







?వేములవాడ, నవంబర్,10, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ హనుమంతరావు ఆదేశాల మేరకు సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది.?ఈ కార్తీక మాస ఉత్సవాలు 2026 నవంబర్ 10వ తేదీ బుధవారం నుండి డిసెంబర్ 08వ తేదీ మంగళవారం వరకు కొనసాగనున్నాయి. ఈ పవిత్ర మాస పర్వదినాల సందర్భంగా ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినుల (ముత్తైదువుల) ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక దీపోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ అధికారులు తెలిపారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినులకు ఆలయ అర్చకులు, అధికారులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, వాయనంతో పాటు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.?ఈ విశేష కార్యక్రమాన్ని ఆలయ ఏఈఓ జయకుమారి ప్రారంభించగా, వారి వెంట ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీమతి రాధ, అలాగే నూగురి నరేందర్ మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

-పెద్దపల్లి పట్టణంలోని జంక్షన్ల వద్ద ఆక్రమణలు తొలగించి అభివృద్ధి పనులు చేపట్టాలి
-ప్రతి పాఠశాల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేయాలి
-రోడ్డు భద్రత ప్రమాణాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రోడ్డు భద్రత ప్రమాణాల అమలు, తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూపెద్దపల్లి పట్టణంలోని జంక్షన్ల వద్ద ఉన్న ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డుపై పశువులను వదిలే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం రూ.10 వేల జరిమానా విధించి, పశువులను గోశాలలకు తరలించాలని ఆదేశించారు.పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, హెచ్‌కేఆర్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన మేర రోడ్డు విస్తరణకు





చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ సజావుగా జరిగేలా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని సంబంధిత వీధి వ్యాపారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.పట్టణంలోని డివైడర్లను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.టౌన్‌లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన యూ టర్న్‌లను సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రామగుండం నగరంలో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్డు స్ట్రిప్స్, రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు.ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను త్వరగా పంపాలని పోలీస్ అధికారులకు సూచించారు.జిల్లాలోని రహదారుల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ వాహనాలు, కార్ల ముందు, వెనుక భాగాల్లో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటి వాటి వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇవి చట్టవిరుద్ధమైన చర్యలని ప్రజలకు తెలియజేస్తూ రోడ్డు భద్రత నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, రోడ్డు భద్రత ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిసిపి రామ్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మండల యాదవ సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం



ఇల్లంతకుంట నవంబర్ 10 తెలంగాణ పత్రిక

వల్లంపట్ల గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతన మండల యాదవ సంఘం కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు ఓరుపుల రాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ సమస్యలపై పోరాడుతామని, అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఐలు రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి

-డిసెంబర్ 5, 6 తేదీల్లో కొత్తగూడెంలో నిర్వహణ
-న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
-ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ

కొత్తగూడెం నవంబర్ 10. తెలంగాణపత్రిక:





ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 5, 6 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్‌లో ఈ మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపా రు. మహాసభల నిర్వహణకు సంబంధించి కొత్తగూడెంలోని యూటీఎఫ్ భవన్‌లో ఐలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది జలసూత్రం శివరాం ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, సీహెచ్ శైలజ, ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఏడునూతల శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు రమేష్ కుమార్ మక్కడ్, టింకటి వెంకటేశ్వర్లు, మీసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐలు గౌరవాధ్యక్షుడు ఎం.వి.ప్రసాదరావు, జిల్లా అధ్యక్షుడు పొనుగోటి కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి కిలారు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని కొత్తగూడెం, దమ్మపేట, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు న్యాయస్థానాలకు చెందిన ఐలు జిల్లా, కోర్టు కమిటీల సభ్యులు, పలువురు న్యాయవాదులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర నాలుగో మహాసభలకు జిల్లా ఆతిథ్యం ఇవ్వడం సంతోషకరమని, న్యాయవాదుల హక్కులు, న్యాయవ్యవస్థలోని సమస్యలు, ప్రజలకు న్యాయం అందించే అంశాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి న్యాయవాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పోషకాహారం అందించాలి



-నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి
-చిన్నారుల ఎదుగుదల, బరువు, ఎత్తును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి
-ప్రతి గర్భిణి, బాలింతను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలి
-పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
-ఐసిడిఎస్ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో ఐసిడిఎస్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో సంబంధిత అధికారులతో నిర్వహించిన ఐసిడిఎస్ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, నూతన భవన నిర్మాణాలు, చిన్నారుల ఎదుగుదల పర్యవేక్షణ, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారంపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, జిల్లాలో నూతనంగా మంజూరైన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.చిన్నారుల ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన ప్రతి చిన్నారి బరువు, ఎత్తును నిర్ణీత వ్యవధిలో కొలిచి రికార్డుల్లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. చిన్నారుల వయస్సుకు తగిన ఎదుగుదల ఉందో లేదో నిరంతరం పరిశీలించాలని తెలిపారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారికి ప్రత్యేక పోషకాహారం అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చిన్నారులకు ప్రభుత్వం



నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఆహార పదార్థాల నాణ్యత, పంపిణీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని, పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలిజిల్లాలోని ప్రతి గర్భిణి, బాలింతను సంబంధిత అంగన్‌వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వారికి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సక్రమంగా అందించడంతో పాటు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గర్భిణులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ, ప్రసవానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. బాలింతలకు, శిశువులకు అవసరమైన పోషకాహారం అందించాలని, తల్లిపాల ప్రాముఖ్యత, శిశు సంరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు.గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు, టీకాలు సకాలంలో అందేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచాలి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ-స్కూల్ విద్యను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆటపాటల ద్వారా చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించాలని, గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఐసిడిఎస్ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సీడీపీఓలు అనిత, అలేఖ్య, సంపద కుమారి, పుష్పలత సూపర్వైజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



కామారెడ్డి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గం లోని ఆయా మండల కేంద్రాలలో మంగళవారం మంజూరైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా మండల రెవెన్యూ అధికారులు మండలాల బిజెపి అధ్యక్షులు దోమకొండ బిజెపి మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి కార్యదర్శి సిద్ధ రాములు రవి పలువురు వార్డు మెంబర్లు లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో దుమారం లేపుతున్న ఫేక్ ఇంజనీరింగ్ సర్టిఫికెట్ల కలకల శీ

కామారెడ్డి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఉమ్మడి రాష్ట్రంలో పేరుమోసిన ఓ యూనివర్సిటీ పేరుతో నకిలీ ఇంజినీరింగ్ సర్టిఫికెట్లు విక్రయించారన్న ప్రచారం కామారెడ్డి జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు 50 మందికి ఈ తరహా సర్టిఫికెట్లు అమ్మినట్లు సమాచారం అందుతుండటంతో ఈ వ్యవహారం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చదవకుండానే రూ. 2-3 లక్షలు చెల్లించి 90 నుంచి 99 శాతం మార్కులతో ఇంజినీరింగ్ పట్టాలు పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగేళ్లు కష్టపడి చదివి, రూ.లక్షలు ఖర్చుచేసి పట్టా పొందాల్సిన చోట డబ్బుతోనే సర్టిఫికెట్ కొనుగోలు చేశారన్న ప్రచారం నిజాయితీగా చదివిన విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తోంది. తాడ్వాయి మండలంలోని రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ తరహా సర్టిఫికెట్లు పొంది విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నట్టుగా ప్రచారం సాగుతోంది. ఇదే విషయమై నెల రోజుల క్రితం తాడ్వాయి పోలీసులకు కొందరు ఫిర్యాదు చేయగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ నకిలీ సర్టిఫికెట్లతో కొందరు ఉద్యోగాలు పొందినట్లు, మరికొందరు విదేశాలకు వెళ్లినట్లు, విదేశాల నుంచి తిరిగి వచ్చిన వారిపైనా ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. సర్టిఫికెట్లను ఉద్యోగాలు, ఉన్నత విద్య, వీసాల కోసం వినియోగించారా అనే కోణంలోనూ ఆరా తీస్తున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. సర్టిఫికెట్లు ఎవరు తయారు చేశారు, ఎక్కడ ముద్రించారు, ఎవరి ద్వారా కొనుగోలు చేశారు, వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు అనే అంశాలపై దర్యాప్తు సాగుతోంది.

రేపాక అంగన్ వాడీ

- 3 లో టెన్ మినిట్స్ ప్రోగ్రాం



ఇల్లంతకుంట నవంబర్ 10 తెలంగాణ పత్రిక

రేపాక అంగన్ వాడీ కేంద్రం - 3 లో మంగళవారం టెన్ మినిట్స్ ప్రోగ్రాం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ మాట్లాడుతూ గర్భవతి నుండి రెండేళ్ల వరకు పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని, జంక్ ఫుడ్, ఫోన్లు అలవాటు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, సర్పంచ్ ఖాత మల్లేశం, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పశువుల నీటి కుండీలు శుభ్రం చేయాలి

ఇల్లంతకుంట నవంబర్ 10 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వేసవి ముందే గ్రామాల్లో పశువుల నీటి కుండీలు శుభ్రపరిచి, గొర్రెలు, ఆవులు, బర్రెలకు నీరు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ సంఘం నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల, జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పొట్ల అంజయ్య, కొలుపుల రవీందర్, కొలుపుల సత్తయ్య, జెల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సాకినాకలో వైభవంగా సాయిబాబా పల్లకి ఊరేగింపు.. భక్తిశ్రద్ధలతో ముగిసిన ఆధ్యాత్మిక కార్యక్రమం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ముంబై నగరంలోని ప్రముఖ ప్రాంతాలలో ఒకటైన సాకినాకలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. స్థానిక పోచమ్మ గుడి వద్ద భక్తుల కోలాహలం మధ్య శ్రీ సాయిబాబా వారి పల్లకి ఊరేగింపు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. సర్వమత సారాన్ని చాటిచెప్పే బాబా నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తుల భారీ జనసందోహం నడుమ సాగిన ఈ పల్లకి ఊరేగింపు స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఆధ్యాత్మిక భావనను చాటుతూ భక్తుల భాగస్వామ్యం:

జీవితంలో కష్టనష్టాలను ఎదుర్కొనే ప్రతి ఒక్కరికీ సాయిబాబా దివ్యచరణాలు ఆశ్రయం కల్పిస్తాయని భక్తులు గట్టిగా విశ్వసిస్తారు. ఇదే నమ్మకంతో సాకినాకలోని పోచమ్మ గుడి ప్రాంగణం నుంచి ప్రారంభమైన పల్లకి ఊరేగింపులో మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాబా చిత్రపటంతో అలంకరించిన సుందరమైన పల్లకిని భుజానెత్తుకుని, భక్తి గీతాలు పాడుతూ, నృత్యాలు చేస్తూ భక్తులు సాగిన వైనం అక్కడి వాతావరణాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక మైమరపులోకి తీసుకెళ్లింది.

ప్రముఖుల రాకతో మరింత శోభ:

ఈ దివ్య వేడుకకు పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేసి సాయిబాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు సోమ్‌నాథ్ బాలాజీ మరియు విశాల్ తివారి తదితరులు ముఖ్య అతిథులుగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాయిబాబా చూపిన మార్గం మానవత్వానికి, తోటివారికి సహాయం చేయాలనే గుణానికి ప్రతీక అని కొనియాడారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతిభద్రతలను, ఐక్యతను పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. కమిటీ సభ్యులు ఘనంగా అతిథులను సత్కరించి, బాబా తీర్థప్రసాదాలు అందజేశారు.

సంబరాలు మరియు ప్రసాద వితరణ:

ఊరేగింపు ముగిసిన అనంతరం భక్తులందరికీ మహా ప్రసాద వితరణ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. సాకినాక ప్రాంతం మొత్తం బాబా నామస్మరణతో ప్రతిధ్వనించగా, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఈ పల్లకి ఉత్సవం దిగ్విజయంగా ముగిసింది.

పెద్దపల్లిలో ప్రత్యేక ధరలకు బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

-వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని ప్రత్యేక ధరలకు అందించడమే లక్ష్యం

-కనకదుర్గ ట్రేడర్స్‌లో ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

-బీపీటీ, కేఎన్ఎం, ఎంఆర్పీ రకం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రూ.79 చొప్పున విక్రయం

-అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు





పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు వినియోగదారులకు ప్రత్యేక ధరలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో పెద్దపల్లి పట్టణంలోని కనకదుర్గ ట్రేడర్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక ధరలకు బియ్యం అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా పెద్దపల్లి పట్టణంలో కనకదుర్గ ట్రేడర్స్‌లో ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ప్రత్యేక ధరలకు వివిధ రకాల బియ్యం విక్రయం ఈ విక్రయ కేంద్రంలో బీపీటీ, కేఎన్ఎం, ఎంఆర్పీ రకం బియ్యాన్ని కిలో రూ.66 చొప్పున, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం బియ్యాన్ని కిలో రూ.74 చొప్పున, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకం బియ్యాన్ని కిలో రూ.79 చొప్పున విక్రయించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు నాణ్యమైన బియ్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కే. శ్రీనాథ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు జీవో నెం.15ను పకడ్బందీగా అమలు చేయాలి



-మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో వీధి కుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-పశువైద్య శాఖ సమన్వయంతో స్థానిక సంస్థలు సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

-వీధి కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో వీధి కుక్కల దాడుల నివారణకు, వాటి నియంత్రణకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 15ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీధి కుక్కల నియంత్రణ, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 15లో పొందుపరిచిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడంతో పాటు ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అవసరమైన సందర్భాల్లో వీధి కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇతర మార్గాలు లేని ప్రత్యేక పరిస్థితుల్లో సంబంధిత నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలు పశువైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన సిబ్బంది, వనరులను సమకూర్చుకొని సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు గోపాల్ రావు,డీపీఓ శ్రీమాల,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో ఘనంగా పద్మశాలి సంఘ సమావేశం.. సమాజ ఐక్యతే మన బలం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల :



అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటూ, చేనేత రంగానికి జీవనాడి అయిన పద్మశాలి సమాజ అభివృద్ధిని కాంక్షిస్తూ సిరిసిల్ల పట్టణంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈరోజు పట్టణ పద్మశాలి సంఘం, సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నూతన కమిటీని సర్వసమ్మతితో ఎన్నుకోవడం జరిగింది. సమాజంలో ఐక్యతను పెంపొందించడం, కులబాంధవుల సంక్షేమానికి బాటలు వేయడమే లక్ష్యంగా ఈ నూతన కమిటీ కొలువుదీరింది.

ఐక్యతే బలము.. సంక్షేమమే ధ్యేయం!

పద్మశాలి సమాజాన్ని మరింత బలోపేతం చేయాలనే సత్సంకల్పంతో ఈ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి కులబాంధవుడిని సంఘంలో క్రియాశీల సభ్యులుగా చేర్పించి, ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు. కష్టసుఖాల్లో సమాజానికి వెన్నుదన్నుగా నిలవడంలో సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.

గౌరవప్రదమైన నూతన కార్యవర్గం వివరాలు:

ఈ నూతన కమిటీకి అధ్యక్షులుగా సమర్థుడైన నాయకుడు గజ్జలి శ్రీధర్ (తండ్రి: రాజేశం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం సర్వోముఖాభివృద్ధికి వీరు అంకితభావంతో పనిచేస్తారనే సంపూర్ణ విశ్వాసాన్ని సమాజం ఉంచింది.

ఇతర కీలక బాధ్యతలను స్వీకరించిన ప్రముఖులు:

ఉపాధ్యక్షులు: ఉడత రమేష్ (తండ్రి: అంజయ్య), ఆడెపు సత్తయ్య (తండ్రి: లక్ష్మణ్)

ప్రధాన కార్యదర్శి: నక్క మల్లేశం (తండ్రి: మల్లయ్య)

కార్యదర్శులు: రచ్చ మహేష్ (తండ్రి: వెంకటయ్య), గంజి వెంకటేశ్వర్లు (తండ్రి: చలమయ్య)

కార్యవర్గ సభ్యులు: గజ్జెల్లి వేణు (తండ్రి: రాజేశం), గడ్డం లింగం (తండ్రి: రామచంద్రం), గాజుల రాజు (తండ్రి: కొమరయ్య), అడిచర్ల రాజు (తండ్రి: మల్లేశం), గజేంద్ర లక్ష్మణ్ (తండ్రి: యాదగిరి)

సమష్టి కృషితోనే స్వర్ణయుగం:

సమాజ ప్రజలందరి సమష్టి కృషితో, పెద్దల మార్గదర్శకత్వంలో పద్మశాలి సమాజ ఐక్యతను నవశకంలోకి తీసుకెళ్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఉద్ఘాటించారు. కులబాంధవుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, ప్రతి ఒక్కరి సమస్యలపై స్పందించి అండగా నిలుస్తామని శపథం చేశారు.

దిగ్గజ నాయకుల అభినందనలు:

ఈ సంతోషకర కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుంటుక పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి మాదాస్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గాజుల సదానందం తదితర ప్రముఖులు విచ్చేసి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఇలాంటి యువ, ఉత్సాహవంతమైన నాయకత్వం ద్వారా పద్మశాలి సంఘం మరింత బలపడుతుందని, రాష్ట్రానికే సిరిసిల్ల ఆదర్శంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్సీ ఎస్టీ కేసు పై విచారణ ప్రారంభించిన డిఎస్పి నాగేంద్ర చారి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో అవునూరి సంధ్యా భర్త శంకర్ ఎస్సీ మాదిగ 42 సంవత్సరాలు అదే గ్రామంలో 1,20గుంటలు భూమి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు అట్టి భూమి మాది అని అదే గ్రామం ముదిరాజ్ కులానికి చెందిన జనగామ సుశీల భర్త పెద్దలు జనగామ చిరంజీవి తండ్రి ఎద్దులు వారికి సపోర్ట్ చేస్తూ మహేష్ సుశీల మంగళి బాలరాజు ఫిర్యాదురాలి ఇంటికి వచ్చి ఫిర్యాదురాలిని తన భర్తని కులం పేరు తో దుశిస్తూ బూతు మాటలు తిడుతూ ఫిర్యాదురాలని తన కుటుంబాన్ని చంపుతానని బెదిరించారని తేదీ 09 -11 -2026 పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు రాగ గంభీరావుపేట సబ్ -ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఆర్ బాలరాజు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయగా మంగళవారం 10.11.2026 రోజున సిరిసిల్ల డిఎస్పి



కె నాగేంద్ర చారి సంఘటన స్థలంనకు చేరుకొని కేసు విచారణ ప్రారంభించారు.